వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 28, నవంబర్ 2022 | 16 పేజీలు

# తెరాసా... బిజెపి రెండు దొంగ పార్టీలే



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల

2లో...



# ఏంటా ధైర్యం

- కలెక్టర్‌కే వ్యతిరేకం
- ప్రతిపనీ వివాదాస్పదం
- సొసైటీల మాటున అవినీతి రాజ్యం
- తప్పులు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం
- అక్రమాలకు అడ్డాగా డిసిఓ కార్యాలయం
- మామూళ్ళ కక్కుర్తితో బినామీలతో స్నేహం
- వారు ఆడించినట్లుగా ఆడుతున్న వైనం
- ఆదివాసీలను వదలని లంచావతారం
- అవినీతి కిం(సి)గ్ ఆగడాలు అడ్డుకునేదెవరు..?

ప్రభాతవార్త ప్రతినిధి / ములుగు:

అవినీతి రాబందులకు నిలయంగా మారిన ములుగు డిసిఓ కార్యాలయంలో సాగుతున్న అడ్డగోలు తంతును అడ్డుకునేవారు లేరా..? ఆదివాసీ ఇసుక సొసైటీల ఏర్పాటు ప్రక్రియలో నిబంధనలకు పాతరేసి అడ్డగోలు వ్యవహారాలు చేసుకుంటూ పోతున్న అవినీతి కింగ్‌పై చర్యలు తీసుకునే ధైర్యం ఎవరికీలేదా..? డిసిఓ కార్యాలయంలో సాగుతున్న అవినీతితంతుపై వస్తున్న అరోపణలను ఉన్నతస్థాయి అధికారులు ఎందుకు సీరియస్‌గా తీసుకోవడంలేదు. దొడ్డిదారిలో ఆదివాసీ సొసైటీలు చేసినట్లుగా ఫిర్యాదులు వస్తున్నా అడ్డదారి సొసైటీలను గ్రామసభలకు అనుమతి ఇస్తున్న తంతు వివాదాలకు కారణం అవుతున్నా ఉన్నతాధికారి మౌనంగా ఎందుకు ఉంటున్నారు..? అనే అనేక ప్రశ్నలకు జిల్లాలో పాలన పక్కాగా లేదనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది.

2 లో..



# కల్తీలు మెరుగు.. తనిఖీలు కరువు

- విషతుల్యమవుతున్న నిత్యావసర వస్తువులు
- వాటినే హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వినియోగం
- నిల్వ చేసిన మాంసంతో వంటకాలు
- దుర్వాసన వెదజల్లుతున్న వంట గదులు
- వైన్స్ షాపు పర్మిట్ రూంల్లో జోరుగా కల్తీ
- పట్టించుకోని అధికారులు, రోగాల బారిన పడుతున్న జనం

**వరంగల్, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుంటే, అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిత్యం విషతుల్యమైన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వాటిని ఆరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించేందుకు తనిఖీలు చేయాల్సిన అధికారులు పత్తా లేకుండా పోవడంతో విక్రయదారులు ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేపడుతున్నారు. దీంతో ప్రజల ప్రాణాల మీదకు వస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రతి వస్తువును కల్తీ చేయడమే కాకుండా, వాటిని మార్కెట్‌లో విక్రయిస్తూ, అక్రమార్కులు సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలను పనంగా పెడుతున్నారు. ప్రతి గ్రామంలో హోటళ్లు పుట్టగొడులా వెలుస్తున్నప్పటికి, అందులో తయారు చేసే ఆహార పదార్థాలు నాణ్యమైనవా, కావా అని తనిఖీలు చేయాల్సిన ఫుడ్ సెఫ్టీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం కాదు కాద, తనిఖీ చేసిన దాఖాలు కనిపించడం లేదు.

2 లో..

# చాక్లెట్ గొంతులో ఇరుక్కొని బాలుడు మృతి





2 లో..

వరంగల్, నవంబర్ 27, ప్రభాతవార్త : చాక్లెట్ గొంతులో ఇరుక్కొని ఓ బాలుడు మృతి చెందిన సంఘటన వరంగల్ నగరంలో చోటు చేసుకుంది.

# కొనుగోలు కేంద్రాల కళకళ

- అంతటా నిండిపోయిన ధాన్యం
- ఆరబెట్టేందుకే ఆరాటం
- వ్యాపారుల చెంతకే సన్నాలు
- కొనుగోళ్లకు 18 కేంద్రాలు



గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

ఆరు మాసాల పాటు రైతులు పడ్డ కష్టం ధాన్యం రూపంలో కళ్లముందుకు చేరుతోంది. గత కొన్నిరోజులుగా పంట నూర్పిడి ప్రారంభమైన క్రమంలో ఇంటికి చేరిన ధాన్యం కాంటాలకు సిద్ధమవుతున్నది. కొన్ని చోట్ల ఇప్పుడిప్పుడే కోతకు సిద్ధమవుతున్న పొలాలు మాత్రం నూర్పిడి కోసం ఎదురుచూసున్నాయి. పొలాల కోతలు, కళ్లాల ఏర్పాట్లు తదితర పనులతో నెల రోజులుగా బిజీబిజీగా మారిపోయిన రైతన్న చేతికందిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తరలించే పనిలో ప్రస్తుతం బిజీగా ఉన్నారు.

2 లో..

# ఏంటా ధైర్యం

మొదటి పేజీ తరువాయి...

ములుగుజిల్లాలోని డిసిఓ కార్యాలయంలో అవినీతి కింగ్ సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలకే వ్యతిరేకంగా పయనిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగానే వినిపిస్తున్నాయి.కలెక్టర్ ఏదైతే చేయొద్దని చెపుతారో ఖచ్చితంగా దాన్నేచేసి చూపిస్తున్న అవినీతికింగ్ జిల్లాలో తానే ఓ బాస్‌లా చలామణిఅయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే జిల్లాలో కలెక్టర్ ఆదేశాలు ఏమాత్రం లెక్కచేయని అధికారిగా అవినీతికింగ్ పేరు తెచ్చేసుకున్నాడు.ఓ ఉన్నతస్థాయి అధికారికి వ్యతిరేకంగా ఆయన ఆదేశాలకు విరుద్ధంగా కేవలం తనకు నచ్చిందే చేస్తూ పోతున్న అవినీతి కింగ్ తాను అడ్డదారి దారిలో చేసే ఒక్కోపనికి రెండు లక్షలకు పైగా డిమాండ్ చేస్తారనేది ప్రధానమైన ఆరోపణ.ఏజెన్సీలో ఆదివాసి ఇసుక సొసైటీల ఏర్పాటుకు సంబందించి సదరు అవినీతికింగ్ బినామీలతో ఏకమై లక్షల్లో గడిస్తూ ఉన్నతాధికారినే లెక్కచేయని పరిస్థితి నెలకొంది.కేవలం మామూళ్ళ కోసం ఏజెన్సీ గ్రామాల్లో వివాదాలు సృష్టించించే దిశగా ఇష్టారాజ్యంగా సొసైటీలను ఏర్పాటుచేస్తూ అవినీతికింగ్ చేస్తున్న అరాచన చర్యలు అడ్డూఅదుపులేకుండా పోతున్నాయి.ఆ అవినీతి రాబంధుచేస్తున్న అడ్డగోలుదందాలపై పిర్యాదులు చేసినా చర్యలు లేకపోవడంతో ఇక్కడ న్యాయంఅనేది అడ్రస్‌లేకుండాపోయిందనేది స్పష్టంగా కనిపిస్తోంది.

**కలెక్టర్ ఎందుకు సీరియస్‌గా తీసుకోవడంలేదు:** డిసిఓ కార్యాలయం కేంద్రంగా దొడ్డిదారిలో సొసైటీలను ఏర్పాటుచేస్తూ గ్రామాల్లో వివాదాలకు ఊతమిస్తున్నారంటూ ఆదివాసీ మహిళలు నేరుగా పలుమార్లు సాక్షాత్తూ జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదులు చేసిన పరిస్థితి ఉంది.అయినా అవినీతి కింగ్ అడ్డగోలు దందాలు ఆపలేదు.ఉదాహరణకు నూగూరు వెంకటాపురం మండలం వీరభద్రవరం రామచంద్రాపురం గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాలను,ఆదివాసీ మహిళాసొసైటీ సంఘాలు అభ్యర్థనను విస్మరించి అవినీతికింగ్ దొడ్డిదారి దారిలో చేసిన సొసైటీలు ఇప్పుడు వివాదాలకు కారణం అవుతున్నా వాటిని రద్దుచేసే విషయంలో అధికారులు వెనకడుగు వేయడం వెనక భారీగా ముడుపులు చేతులుమారాయనే విమర్శలు వస్తున్నాయి. అడ్డదారి సొసైటీలపై అనర్హత వేటువేయకపోడంపై ఆర్థికపరమైనలావాదేవీలే కారణం అనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. కలెక్టర్ ఆదేశాలు ఇస్తున్నా అవినీతి కింగ్ కనీసం పట్టించుకోక పోవడంపై జిల్లా పాలనాధికారి ఎందుకు సీరియస్‌గా తీసుకోవడంలేదనే ప్రశ్నలు సైతం ఇక్కడవ్యక్తమౌతున్నాయి.

**సరిచేసాను....బినామీ ప్రచారం...** నూగూరు వెంకటాపురం మండలంలోని రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన ఓ సొసైటీపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సదరు అవినీతి కింగ్ ఓ బినామీని పిలిపించుకొని మాట్లాడటం మరోవివాదానికి తెరలేపింది.అయితే డిసిఓ కార్యాలయానికి వెళ్లివచ్చిన తర్వాత బినామీ ఇక్కడ అనేక ప్రగల్భాలు పలుకుతున్నాడు.ఫిర్యాదు అందగానే వెంటనే తనకు సమాచారం వచ్చేసిందని డిసిఓ కార్యాలయంలో తనకు అంత పలుకుబడి ఉందంటూ తన పక్కన తిరిగే అమాయకులకు చెపుతున్నాడట. ఫిర్యాదు చేస్తే ఏమౌతోంది..?మళ్ళీ సరిచేసుకున్న.... కాకపోతే అదనపు ఖర్చు అవుతోంది..అంతేగా అంటూ కోతలు కోస్తున్నాడట. ఫిర్యాదు అందిన కొద్ది నిమిషాల్లోనే అవినీతి కింగ్ బినామీకి ఫోన్‌చేసి రమ్మన విషయాన్ని బినామీనేఊరంతా చెప్పుకొని మరీ వెల్లడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది.కలిసి వచ్చాక కూడా అంతా సరిచేసుకొని వచ్చానని అధికారి తనవైపే ఉన్నాడంటూ ప్రచారం చేయడంవిశేషం.బినామీ చేస్తున్న ప్రచారంచూస్తే పరోక్షంగా మళ్ళీ ముడుపులు చెల్లించుకొని సరిచేసుకున్నాను అనే విషయాన్ని చెప్పకనే చెపుతున్నట్లుగా అనిపిస్తోంది.ఐతే నిబందనలకు విరుద్ధంగా రామచంద్రాపురంలో రెవెన్యూ ఉద్యోగి నేతృత్వంలో ఏర్పాటైన సొసైటీని రద్దుచేసే యోచనలో డిసిఓ కార్యాయలంలో చర్చలు సాగుతున్నాయని తెలుస్తోంది.అలాచేయకుండా ఆసొసైటీకి అర్హతకల్పిస్తూ గ్రామసభలో అవకాశంఇస్తే అక్కడజరిగే వివాదాలకు తామే భాద్యతవహించాల్సివస్తోందనే బావన డిసిఓ కార్యాల ఉద్యోగుల్లో ఉన్నట్లుగా సమాచారం.అదే జరిగితే జిల్లా వ్యాప్తంగా దొడ్డిదారి చేసిన అన్నిసొసైటీలబాగోతం వెలుగులోకి వచ్చేఅవకాశాలు ఉంటాయని ఆ కార్యాలయు ఉద్యోగులు అవినీతికింగ్‌కు వివరిస్తున్నట్లుగా సమచారం.రామచంద్రాపురంలో రెవెన్యూఉద్యోగికి సంబందించిన సొసైటీపై వచ్చినఫిర్యాదు నేపద్యంలో అవినీతికింగ్ తక్షణచర్యలు తీసుకొని వివాదాన్ని సర్దుమణిగేలా చేస్తారా....?లేదా వివాదాలకు కారణం అవుతారా..?అనేది వేచిచూడాలి.

# కొనుగోలు కేంద్రాల కళకళ

మొదటి పేజీ తరువాయి...

తేమశాతం తక్కువగా ఉండాలన్న షరతులతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను స్థాపించగా రైతులు తమకు అనుకూలంగా ఉన్న ప్రతి చోట ధాన్యాన్ని ఆరపెడుతున్నారు. త్వరగా తేమశాతాన్ని తగ్గించుకునేందుకు తాప త్రయ పడుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర లభిస్తున్న దొడ్డు రకం ధాన్యాన్ని కంటాకు సిద్ధం చేసేందుకే రైతులు తిప్పలు పడుతుండగా సన్నాలు సాగు చేసిన రైతులు మాత్రం నేరుగా వ్యాపారులనే ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ కొనుగోలు కేం ద్రాల్లో చెల్లించే ధరలకన్నా వ్యాపారులు పెట్టే రేటే ఎక్కువగా ఉంటున్న క్రమంలో ఈ పరిస్థితి నెలకొని ఉన్నట్లు తెలుస్తున్నది. మండలంలో ఈ ఖరీఫ్‌లో సుమారు 12500 ఎకరాల్లో వరి సాగు చేయగా ఇందులో 80 శాతం దొడ్డు రకాలు సాగు చేసినట్లు సమాచారం. కళ్లాల నుండి ధానా ్యన్ని రైతులు కొందరు నేరుగా కొనుగోలు కేంద్రాలకే తరలించి అవే మైదానాల్లో ఆరపెడుతుండగా కొందరు రైతులు పబ్లిక్ రోడ్లను ఇందుకు ఉపయోగిస్తున్నారు. దీంతో మండలంలోని ఏ ప్రధాన రోడ్డు చూసినా ధాన్యం తోనే దర్శనమిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం పేరుతో ఇంకా కాంటాలు ప్రారంభించకపోగా ఆరబెట్టిన ధాన్యంతోనే కేంద్రాలు నిర్వహించే స్థలాలు నిండిపోయాయి. దీనివల్ల పూర్తిగా ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన రైతులు కొన్ని కేంద్రాల్లో కాంటాలు పెట్టించుకోలేని పరిస్థితి నెలకొని ఉంది.

**కొనుగోళ్లకు 18 కేంద్రాలు...** మండలంలోని ధాన్యం సేకరణకు ప్రభుత్వం మంజూరు చేసిన 18 చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీదుకు అన్ని రకాల సిద్ధం చేసారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఒక అడుగు ముందుగానే వేసిన ఐకెపి మండలంలోని గూడూరు, అయోధ్యాపురం, నాయకపల్లి, గాజులగట్టు, బొద్దుగొండ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వీటి ద్వారా 70వేల క్వింటాళ్ల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టు ్టకుంది. ఇప్పటికే గాజులగట్టు సెంటర్ నుండి మూడు లారీల ధాన్యాన్ని తరలించినట్లు ఐకెపి ఎపిఎం తెలిపారు. ఇదిలా ఉండగా పిఎసిఎస్ ఆధ్వర ్యంలో మండలంలోని గూడూరు, భూపతిపేట, అయోధ్యాపురం, గుండెంగ, బొల్లెపెల్లి, తీగలవేణి, గోవిందాపురం, అప్పరాజుపల్లి, కొల్లాపురం, మట్టెవాడ గ్రామాల్లో 10 కేంద్రాలను ప్రారంభించారు. ఈ కేంద్రాల్లో ఈనెల 28 నుండి కాంటాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక గిరిజన సహకార స ంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దామరవంచ, మచ్చర్ల, పొనుగోడు గ్రామాలో మూడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం ఖరీదుకు సిద్ధమయ్యారు. తక్కువ తేమశాతం నిబంధనతో పాటు తాలు కూడా ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని ఖరీదు చేసే పరిస్థితి లేకపోవడంతో తాలును తీసేసేందుకు కేంద్రాల వద్ద ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేసారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఐకెపి పరిధిలోని అన్ని కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేయగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రాల్లో ప్రస్తుతం నాలుగుచోట్ల మా త్రమే ఏర్పాటు చేసినట్లు సమాచారం. నెక్కొండ ఎఎంసి ద్వారా పా ్యడీ క్లీనర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, టార్పాలిన్లు సమకూర్చారు. ప్యాడీ క్లీనర్లు లేనిచోట రైతులే కేంద్రాలకు సమీపంలో ధాన్యాన్ని తూర్పార పడుతున్నారు. దామరవంచ (చక్రుతండా) వద్ద ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉన్నప్పటికీ దాని కొరకు వేచి చూడలేని క్రమంలో రైతులే తూర్పార పడుతున్న దృశ్యం కనిపించింది. మొత్తానికి మండలంలోని కొనుగోలు కేంద్రాలన్నీ ధాన్యంతో కళకళలా డుతున్నాయి. అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటవెంటనే కాంటాలు పెట్టే విధంగా, కాంటా పెట్టి బ్యాగింగ్ చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా మిల్లులకు తరలించే దిశగా చర్యలు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# కల్తీలు మెరుగు..తనిఖీలు కరువు..

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి వస్తువును కల్తీ చేయడమే కాకుండా, వాటిని మార్కెట్‌లో విక్రయిస్తూ, అక్రమార్కులు సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలను పనంగా పెడుతున్నారు. ప్రతి గ్రామంలో హోటళ్లు పుట్టగొడులా వెలుస్తున్నప్పటికి,అందులో తయారు చేసే ఆహార పదార్థాలు నాణ్యమైనవా, కావా అని తనిఖీలు చేయాల్సి న ఫుడ్ సెఫ్టీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం కాదు కాద, తనిఖీ చేసిన దాఖాలు కనిపించడం లేదు. అదేవిధంగా గ్రామాల్లో సైతం ఆర్డర్ల పై మటన్, చికెన్ వంటకాలు చేసి విక్రయిస్తున్నారు. వారు కూడా నాణ్యమైన నూనె, పిండితో పాటు వంటకు ఉపయోగపడే వస్తువులు నాణ్యత లేని వాడుతున్నారు.మటన్,చికెన్ అమ్మకం సమయంలో జీవాల ఆరోగ్యవంతంగా ఉన్నాయా లేదా అని పశు సంవర్థకశాఖ వైద్యులు పరిశీలించిన తర్వాతనే వాటి అమ్మకాలు చేపట్టాలి.కొందరు అవేమి పట్టించుకోకుండా ధనర్జానే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం అడుతున్నారు. హోటళ్లు, మిర్చి బండ్లు,ఫాస్ట్‌ఫుడ్, బేకరి,గప్‌చుప్ బండ్ల వరకు కనీస నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదు. రోజంతా వినియోగించిన నూనె చల్లారిన తర్వాత తిరిగి వాడరాదనే నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు.పలు మిర్చి దుకాణాలు,పాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వహకుల తీరుతో ఆరోగ్యం దెబ్బతింటుందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు.నిర్వహకులు నాణ్యత ప్రామాణాలు పాటించకుండానే తినుబండారాల విక్రయాలు జరుపుతున్నారు.మిగిలిన మాంసం,చికెన్ ఇతర తినుపదార్థాలను డీఫ్రిజ్‌లో నిల్వచేస్తూ, మరుసటిరోజు యదేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా రంగులను కలుపుతూ క్యాన్సర్,గుండె జబ్బులు వంటి ప్రాణాంతకమైనా రోగాలకు కారణమవుతున్నారు.

# చాక్లెట్ గొంతులో ఇరుక్కొని బాలుడు మృతి

మొదటి పేజీ తరువాయి...

ఇటీవల కంగర్‌సింగ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లి తిరిగొచ్చారు. శనివారం పిల్లలు స్కూల్‌కు వెళ్లే క్రమంలో విదేశాల నుంచి వచ్చిన తండ్రి తీసుకొచ్చిన చాక్లెట్‌ను వారికి ఇచ్చారు. వీరిలో రెండో తరగతి చదువుతున్న కుమారుడు సందీప్ (8) స్కూల్‌కు వెళ్లి చాక్లెట్‌ను నోట్లో వేసుకున్నాడు. అది గొ ంతులో ఇరుక్కోవడంతో ఊపిరాడక కింద పడిపోయాడు. గమనించిన పాఠశాల సిబ్బంది తండ్రికి సమాచారం అందించి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. గొంతులో చాక్లెట్‌ను గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తుండగానే సందీప్ మృతి చెందాడు. బాలుడి మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

# తెరాసా... బిజెపి రెండు దొంగ పార్టీలే

మొదటి పేజీ తరువాయి...

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల



**నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ దేశంలో బిజెపి పార్టీలు ఇవి రెండు దొంగ పార్టీలే అని రాభోయే రోజుల్లో పార్టీలను నామరూపాలు లేకుండా చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వెస్ఎస్ షర్మిల అన్నారు. ప్రజాప్రస్థానం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాదయాత్ర ఆదివారం నర్స ంపేటకు చేరుకుంది. 3500 కిలో మీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద పైలాన్‌ను ప్రారంభించింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడుతూ బిజెపి, తెరాసా పార్టీలో అధికార దాహం కోసం ఒకరిపై ఒకరు ఐటి, ఈడీ దాడులు చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. రెండు పార్టీలు స్వార ్థ పూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బిజెపి పార్టీ గత రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని చెప్పిందని టిఆర్ఎస్ పార్టీ ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి మాట మార్చాయన్నారు. బిజెపి దేశంలో పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెంచిందని రాష్ట్రంలో కేసిఆర్ ఆర్టీసి చార్జీలు, కరెంట్ చార్జీలు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచారన్నారు. ప్రజల గురించి రెండు పార్టీలు ఏమాత్రం ఆలోచించకుండా అధికారం కోసమే పాకులాడుతున్నాయన్నారు. రాభోయే రోజుల్లో రాజన్న రాజ్యం రావాలంటే మీరందరు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా తనను ఆశీర్వదించాలని రాజశేఖర్‌రెడ్డి పథకాలు అమలు చేస్తానని అన్నారు. అనాడు రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో 46లక్షల మందికి ఇండ్లు కట్టించారని, ఫీజు రియంబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ, పెన్షన్లు ఎన్నో పథకాలను ప్రవేశపెడితే ముఖ్యమంత్రి కేసిఆర్ కమీషన్ల కోసం కకృత్తి పడి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేసిన కేసిఆర్ ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వలేదని, రైతు రుణమాఫి చేయలేదని విమర్శించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాదయాత్ర చేస్తున్నానని మీ అందరి ఆశీర్వదం ఉంటే తెలంగాణలో రాజన్న రాజ్యం తీసుకొస్తానన్నారు. చేవెల్లలో మొదలైన ప్రజా ప్రస్థానం పాదయాత్ర నర్స ంపేటలో 3500 కిలోల మీటర్లు దాటిందని మీ అభిమానం, మీ ఆశీర్వాదం నన్ను నడిపించిందన్నారు. వైఎస్ఆర్ చనిపోయి 13 ఏళ్లు అయిన ఆయన ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. వైఎస్ఆర్ ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు పోడు భూములకు 3లక్షల పట్టాలు, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందేలా చేశాడన్నారు. ఇప్పుడు కేసిఆర్ మాత్రం బంగారు తెలంగాణ పేరు చెప్పి అరచేతిలో వైకుంటం చూపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. వైఎస్ విజయమ్మ మాట్లాడుతూ దివంగత రాజశేఖర్‌రెడ్డి అందరి బాగోగులను దృష్టిలో పెట్టుకొని స్వయంగా మీ వద్దకు వచ్చి మీ సమస్యలు విని తీర్చిన గొప్ప వ్యక్తి అని అలాంటి పాలన మల్లి రావాలంటే ఆయన కూతురు షర్మిలను ఆధరించాలన్నారు. షర్మిల ఒక ప్రస్థానం అని రాభోయే యుద్ధం మీరే నడుపాలని ఆయన అన్నారు.

**పెద్దికి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి...** తెలంగాణ ఉద్యమానికి ముందు ఒక సామాన్య వ్యక్తిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వందల కోట్లు ఎలా వచ్చాయని వైఎస్ షర్మిల విమర్శించారు. ఉద్యమం పేరుతో డబ్బులు దండుకోవడమే నేర్చుకున్నాడని అన్నారు. ఈ నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యే ఉన్నారని వారే భార్య భర్తలు ఇద్దరు అని అన్నారు. ఒకప్పుడు ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి కోట్ల ఆదిపతి ఎలా అయ్యాడని తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు ఉద్యమకారుడు ముదిరి కబ్జాకోరు అయ్యారన్నారు. నర్స ంపేటలో ఎమ్మెల్యే అణుచరులు కన్ను పడితే భూమిని కబ్జా చేస్తున్నారని లే ఔట్‌లలో గ్రీన్‌లాండ్‌లు మాయం అవుతున్నాయని అన్నారు. రాభోయే రోజుల్లో స్థానిక ఎమ్మెల్యేకు ఇక్కడి ప్రజలు తగిన బుద్ది చెప్పాలని కోరారు. ఈ నియోజకవర్గంలో 20వేల ఎకరాల్లో పంట నష్టం జరిగితే ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బడాయి పేరుతో మనుషులను రప్పించి ఫోటోలకు ఫోజులు ఇచ్చి ప్రెస్‌మీట్లు పెట్టారే తప్పా 15 రోజుల్లో పరిహారం ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. పేరుకు పెద్ది సుదర్శన్‌రెడ్డి కాని మనిషి బుద్ది మాత్రం చిన్నదే అని అన్నారు. ఈ నియోజకవర్గంలో రంగాయ చెరువు ద్వారా 35వేల ఎకరాలకు నీళ్ల ఇచ్చిందని వైఎస్ఆర్ అని, పాకాల కాల్వలు, ఎస్సారెస్పి కాల్వలకు మరమ్మత్తు చేయించి 50వేల ఎకరాలకు సాగు నీరందించింది వైఎస్ఆర్ అని అదేవిధంగా 8 సబ్‌స్టేషన్లు నాలుగు కస్తూర్బా పాఠశాలలు ఇచ్చారని ఇదే నియోజకవర్గంలో 30వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు. అదే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని ఆమె ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కన్వీనర్ నాడెం శాంతికుమార్, ఏపూరి సోమన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో చింతలపల్లి గ్రామం

**-గ్రామ హద్దులు చూపాలని కలెక్టర్‌కు, ఆర్డీఓకు వినతి పత్రం**
**-అభివృద్ధికి నోచుకోని రెండు గ్రామ పంచాయితీలు**
**-సొమ్ము ఒకరిది సోకు మరొకరిది**



*ఎల్కతుర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని చింతలపల్లి ఇంద్రా నగర్ రెండు గ్రామాలు ఎల్కతుర్తికి అనుసంధానం నడుస్తున్న ఒకప్పుడు ప్రస్తుతం రెండు గ్రామాలు ఎల్కతుర్తి శివారుకు సంబంధించిన గ్రామాలు కాగా చింతల పల్లి గ్రామం 1982వ సంవత్సరంలో గ్రామపంచాయితీ ఏర్పడగా ఈ పంచాయితీకి ఇందిరా నగర్ 1500 జనాభా ఉన్నప్పటికీ ఇందిరా నగర్ నేషనల్ ఎన్‌హెచ్ 765 రోడ్ సిద్ధిపేట్ వరంగల్ నేషనల్ హైవేరోడ్డు మీద ఉన్నప్పటికీ దీనిని తెలంగాణ వచ్చినాక ఇంద్రానగర్ నూతనగ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయగా చింతలపల్లికి ఆమ్లేట్ ఉన్న విలేజ్‌ని గ్రామపంచాయితీ ఏర్పాటు కాగా గ్రామపంచాయితకి సంబంధించిన నిధులు పన్నులు, చింతపల్లికి సంబంధించిన నిధులు పన్నులు ఈ రెండు గ్రామాల భూ కేటాయింపులు అన్ని ఎల్కతుర్తి ఖాతాలో వెల్లుచున్నాయని గ్రామస్థుల వాదన వచ్చే పన్నులు భూమి పర్మిషన్లు ఇతరములు వచ్చే ఆదాయం పన్నులు, స్థానిక మండల కేంద్రంలో కాతాలో జమ అవుతున్నాయని గ్రామస్థుల వాదన అయినప్పటికీ రెండు గ్రామ పంచాయితీలుగా నడుస్తున్న క్రమంలో ఈ రెండు గ్రామాలకు హద్దులు అనేవి లేకుండా భూముల లావాదేవీలు సర్వే నెంబర్లు ఎల్కతుర్తి శివారు అని రాస్తారే కాన ఇంద్రానగర్ చింతలపల్లి అని రాయకపోవడంలో వచ్చే భూ పర్మిషన్లు మొదలైన ఆదాయం అంతా ఎల్కతుర్తి ఖాతాలో జమౌతున్నాని సంబంధించిన వివరాలు మొత్తం మండల కేంద్రం ఆధీనంలో ఉన్నప్పటికీ ఈ రెండు గ్రామాల ప్రజలు హద్దులు లేక గత 25 సంవత్సరాల నుంచి వెనుకబడుతు ఉంటుందని ఈ మధ్యనే చింతపల్లికి సంబంధించిన గుత్తేదారి భూమి కొనుగోలు చేసి అందులో ప్లాట్లు ఏర్పాటు చేసుకుని నడిపిస్తున్న క్రమంలో ఈ ప్లాట్లు చింతపల్లి శివారులో ఉన్న ఎల్కతుర్తి కేంద్రానికి సంబంధించిన పంచాయితీ సెక్రటరీ పర్మిషన్ ఇవ్వడంలో హాస్యంగా మారిందని గ్రామస్థులు తెలిపారు. ఈతతంగం సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్నట్లుగా ఉందని చింతలపల్లి శివారులో ఉన్న ఇందిరానగర్ చింతలపల్లి గ్రామాలకు సంబంధించిన ఈ భూమి ఉన్నప్పటికీ చింతలపల్లికి వచ్చే ఆదాయం ఎల్కతుర్తి పంచాయితీకి వెళ్లడం వల్ల నిధులు దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఆర్‌డీఓ కు తహశీల్దార్‌కు విన్నవించి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే సంబంధిత అధికారులు రెండు గ్రామాల భూ కేటాయింపులు హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు.

## కాంగ్రేస్‌ను వీడి టీఆర్ఎస్‌లోకి రారు

**ఎమ్మెల్యే మాటలు ఆశ్చర్యకరం**

*నడికూడ,ప్రభాతవార్త:*



కాంగ్రేస్ పార్టీని వీడి ఏ ఒక్కరూ కూడా టీఆర్ఎస్ పార్టీలో చేరరని నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన కాంగ్రేస్ మండల నాయకుడు పర్నెం మల్లారెడ్డి,రాయపర్తి గ్రామ కమిటి అద్యక్షుడు మారెం దేవేందర్ రెడ్డి తెలిపారు.పథకాల ఆశ చూపి ఓటర్లకు పార్టీ కండువ కప్పుతున్నారన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపర్తి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆద్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరిన వాళ్ళలో ఒక్కరు కూడా కాంగ్రేస్ పార్టీకి సంబందించిన వారు కాని పార్టీలో ప్రాథమిక సభ్యత్వం ఉన్నవారు కాని లేరని వారు తెలిపారు.మామూలు ఓటర్లకు పార్టీ కండువ కప్పి వారి జీవితాలతో ఆడుకోవద్దన్నారు.అదేవిదంగా గ్రామంలో ఎమ్మెల్యే మాట్లాడిన మాటలను విమర్శిస్తూ దళిత బందు అడిగిన వారికి డబుల్ బెడ్‌ద్రూంకు అడగవద్దని అనడం అశ్చర్యకరమన్నారు.ఒక పథకం తీసుకున్న లబ్దిదారుడు ఇంకొక పథకానికి అర్హుడు కాదా అని వారు ప్రశ్నించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, మండంల ప్రజాప్రతినిదులు,జెడ్పిటీసీ గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటిసీలు హాజరుకావాలని కోరారు.

## బాబా రాందేవ్ పై నిర్భయ కేసు నమోదు చేయాలి

**-ఎన్ఎఫ్‌డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి**

*పోచమ్మమైదాన్, నవంబర్ 27, ప్రభాతవార్త*




ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ యోగా పేరుతో వ్యాపారం చేసుకుంటూ కార్పోరేట్ దోపిడీకి పాల్పడుతూ ప్రజల దృష్టిలో మాత్రం వ్యాపారాన్ని పెంచడానికి యోగా ఆసనాల పేరుతో అర్ధనగ్న దుస్తులు వేసుకొని సన్యాసి అవతారమెత్తిన రాందేవ్ బాబా మహిళలపై అసభ్యకరంగా మాట్లాడితే తగిన శాస్తి చేస్తామని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నేదునూరి జ్యోతి హెచ్చరించారు. బాబా రాందేవ్ మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్‌లో రాష్ట్ర కార్యదర్శి నేతృత్వంలో ధర్నా చేపట్టి బాబా రాందేవ్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని నేదునూరి జ్యోతి మాట్లాడుతూ సాధువుల ముసుగులో ప్రవచనాల పేరుతో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని మహిళలంటే చులకన భావంతో అసభ్యంగా మాట్లాడితే మహిళల చేతిలో పరాభవం తప్పదని, వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వెంటనే బాబా రాందేవ్ పై నిర్భయ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్లూ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రహేల, పిడకల దివ్య, నిఖత్ షభన సుప్రియ కోగిల మానస సునీత స్వప్న, సత్య, రజిత, పద్మ, అనిత, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ బాబా దిష్టిబొమ్మ దగ్ధం

**-రాందేవ్ బాబా మహిళలకు క్షమాపణ చెప్పాలి**

*భీమదేవరపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త*

ముల్కనూర్‌లో భారతీయ జాతీయ మహిళా సమాఖ్య కార్యకర్తలు రాందేవ్ బాబా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆదివారం ఎస్ఐఎఫ్ డబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి హనుమకొండ జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం నిరసన సభలో వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో తానే నగరంలో మహిళలు బట్టలు లేకుండా అందంగా ఉంటారని అసభ్యకరంఆ మాటలు మాట్లాడుతూ భారతీయ స్త్రీలను ఆట వస్తువుగా



మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసణ కార్యక్రమంలో తిరుపతి గోలు ఉమా దూస భాగ్య అంబాల లక్ష్మీ మంచాల ఐలమ్మ మాట్లపుష్ప తదితర మహిళలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో మల్లికార్జునస్వామి అర్చకులు మృతి

*జఫర్‌గఢ్, నవంబరు27 ప్రభాతవార్త :*



మండలంలోని తిమ్మంపేట గ్రామంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవస్థాన అర్చకుడు ఉగ్రదండి చంద్రమౌళి శర్మ గుండెపోటుతో మరణించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. గత 30సంవత్సరాల నుంచి మల్లికార్జునస్వామి దేవాలయంలో అర్చకుడిగా పనిచేస్తు గ్రామస్తులతో కలివిడిగా ఉండేవారని, స్వగ్రామమైన నమిలిగొండనుంచి ప్రతీ రోజు ఉదయం వచ్చి దేవస్థానంలో పూజలు నిర్వహించి వెళ్లుతూ ఉండేవరాని తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ వారి స్వగ్రామమైన నమిలిగొండకు చేరుకుని వారి కుటుంబ్నా పరామర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిసంఘం సభ్యులు చాడ గణేష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడినడ, పెండ్లి శ్రీనివాస్, మండల రమేష్ ఫ్యాక్స్ డైరెక్టర్ అబ్బురబోయిన నాగరాజు, కుంభోజి శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ కుంభోజి మహదేవ్, నూకల మల్లేశ్ పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్తకు జన్మదిన శుభాకాంక్షలు

*పోచమ్మమైదాన్, నవంబర్ 27, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగరం 24వ డివిజన్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆకు తోట సుధాకర్, ఎస్ ఎస్ఎస్ ఆది వారం జన్మదిన సందర్భంగా వారి నివాసంలో స్థాని కులు ఆత్మీ యులు, వ్యాపా రవేత్తల ఆధ్వ ర్యంలో భారీ కేక్ కట్ చేసి వైభ వంగా జన్మదిన వేడు కలు నిర్వ హించి ఆత్మీయ శుభా కాంక్షలు తెలిపారు. వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కార్పొ రేటర్లు ఆకుతోట రామ తేజస్విని శిరీష్, సురేష్ కుమార్ జోషి, అనిల్ చిట్టి, డివిజన్ ముఖ్య నాయ కులు శివరాజ్, కిరణ్ కుమార్, సోను, మదన్, సద్దాం, రబ్బాని, ప్రము ఖులు ఆత్మీయ శుభా కాం క్షలు తెలిపారు.


### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అగు పోలాస మహేందర్, తండ్రి: సాయిలు, గ్రామం: కొండాపురం, మం॥ రాయపర్తి, జిల్లా: వరంగల్ తన పేరున స్థిరాస్తిని కొనుగోలు చేసుకొనుటకు నిర్ణయించుకొని ఈ క్రింది షెడ్యూల్స్ A,B మరియు C సర్వే నెం: 144/B లో గల ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 2.122 చ॥గజాలు వివరముగా తెలియజేయనైనది. వెలికట్ట గ్రామము, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లాలో గలదు. 1) శ్రీ పోతరాజు శ్రీనివాస్, S/o సోమయ్య గ్రామము & మండలం తొర్రూరు, జిల్లా మహబూబాబాద్ (షెడ్యూల్ A) 2) శ్రీమతి బాషబోయిన కమల, భర్త: కిరణ్ గ్రామం & మండలం: తొర్రూరు, జిల్లా: మహబూబాబాద్, (షెడ్యూల్ B) మరియు 3) శ్రీమతి పోతరాజు పద్మ, భర్త: యాకేందర్, గ్రామం & మండలం తొర్రూర్, జిల్లా మహబూబాబాద్ (షెడ్యూల్ C) గార్ల వద్ద నుండి నా క్లయింట్ కొనుగోలు చేసుకొనుటకు అంగీకరించి కొంత విక్రయ ప్రతిఫలం చెల్లించి పై వారి నుండి విక్రయ అగ్రిమెంట్ ఏర్పరుచుకోనైనది. కావున పై వారికి చెందిన ఈ క్రింది షెడ్యూల్స్ A,B మరియు C గల స్థిరాస్తిపై ఎవరికి గాని ఎలాంటి అభ్యంతరములు గాని క్లైములు గాని మరియు ఆక్షేపణలు గాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7)ఏడు రోజులలో తగిన సాక్ష్యాధారములతో లిఖితపూర్వకముగా ఈ క్రింద తెలిపిన అడ్రస్ కు తెలుపగలరు. లేనిచో ఈ క్రింది షెడ్యూల్స్ A,B మరియు C దాఖలు గల ఆస్తిపై ఎవ్వరికైనా అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని క్లైములు గాని లేవని భావించి నా క్లయింట్ పేరున పై వారిచే రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు చేసుకోగలరు. తదుపరి వచ్చు క్లైములు, ఆక్షేపణలు ఇతరత్రా ఏవైనా వచ్చినను చెల్లనేరవు.

**షెడ్యూల్ A** ఆస్తి: మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం వెలికట్ట గ్రామ పరిధిలో గల సర్వే నెం. 144/B లో ఖాళీ స్థల విస్తీర్ణం: 1.275 చదరపు గజాలు యొక్క **హద్దులు:** తూర్పు: 25 ఫీట్ల ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ రోడ్డు, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: 100 ఫీట్ల ఆర్ అండ్ బి రోడ్డు, ఖమ్మం నుండి వరంగల్ మరియు ఇతరుల భూమి దక్షిణం: యాకుబ్ అలి మరియు కుమారుల భూమి

**షెడ్యూల్ B** ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, వెలికట్ట గ్రామ పరిధిలో గల సర్వే నెం. 144/B లో ఖాళీ స్థల విస్తీర్ణం 363.00 చదరపు గజాలు యొక్క **హద్దులు:** తూర్పు: 25 ఫీట్ల ఎస్ఆర్ఎస్పి కెనాల్ రోడ్డు, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: గొడుగు భిక్షపతి గారి స్థలం: దక్షిణం: అలువాల విజయలక్ష్మి గారి స్థలం

**షెడ్యూల్ C** ఆస్తి: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం, వెలికట్ట గ్రామ పరిధిలో గల సర్వే నెం:144/B1 లో ఖాళీ స్థల విస్తీర్ణం: 484.00 చదరపు గజాలు యొక్క **హద్దులు:** తూర్పు: 25 ఫీట్ల ఎస్.ఆర్.ఎస్.పి. కెనాల్ రోడ్డు, పడమర: రజ్యా గారి స్థలం, ఉత్తరం: ఇంద్రసేనారెడ్డి గారి స్థలం: దక్షిణం: గొడుగు భిక్షపతి గారి స్థలం.

నా క్లయింట్ కోరిక మేర ఈ ప్రకటన జారీ చేయనైనది.

సం/- **టి. వేంకటేశ్వర స్వామి, ఎస్, సంధ్యారాణి,** న్యాయవాదులు
ఇ.నెం: 1-2-336/5, గీతా నగర్, జనగామ పట్టణం & జిల్లా
సెల్: 9849757682, 9989038654

పరకాల వార్త



## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

*పర్వతగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాయపురం శ్రీనివాస్ తండ్రి రాయపురం సాయిలు నిన్న సాయంత్రం ఐదు గంటలకు అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ వారి కుటుంబ సభ్యున్ని పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పలయ్య, మాజీ ఎంపిపి వాళ్ళందాస్, రంగయ్య, వారి బంధు మిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఉషాదయాకర్

*రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*



మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన తెరాసా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వేముల రమేష్ తండ్రి వేముల బిక్షపతి అనారోగ్యంతో మరణించగా వారి ప్రార్థివ దేహానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చూర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయకర్‌రావు నివాళ్లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు వనజ రాణి, వర్దన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు నరసింహచార్యులు, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, ఉందాటి సతీష్, టిఆర్ఎస్ మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రూస్‌లీ జన్మదిన వేడుకలు

*రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*

మార్షల్ ఆర్ ్ట్స యోధుడు బ్రూస్‌లీ 82వ జన్మదినం మండల కేంద్రంలో బుదవారం ఘనంగా నిర్వహించారు. బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ మాస్టర్ బెజ్జం పాపారావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ముందుగా బ్రూస్‌లీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. తదుపరి కేక్ కట్ చేసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్ ్స నేర్చుకోవడం వలన ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం పెంపొందించుకోవచ్చని తెలిపారు. బ్రూస్‌లీ మార్షల్ ఆర్ట్స్‌కు ఒక కార్య సాధకుడు అని కొనియడారు. ఆయన జీవితం ఎన్నటికి ఆదర్శంగా నిలుస్తుందని వాఖ్యానించారు. మహిళల వ్యక్తిగత భద్రతకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జెరిపోతుల యాకయ్య(బాషా), బీరెల్లి సాంబయ్య, మడిపెల్లి హేమంత్, జెరిపోతుల యాకన్న, శ్రీనివాస్, ఐత శ్రీనివాస్, చిలుముల్లా సాయితేజ, విద్య, సురేందర్, ఉబ్బని శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ అవార్డు గ్రహీతకి ముదిరాజ్ ఎంప్లాయిస్ సన్మానం

*రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*



మండలంలోని మైలారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి చేపల వృద్ధి సాధించడంతో పాటు, వ్యాపారంలో మెళుకువలు పాటించి సంఘ సభ్యులకు ఉపాధి చూపించడంలో కేంద్ర ప్రభుత్వంచే జాతీయ ఉత్తమ మత్స్యకార సంఘ అవార్డు పొందిన మత్స ్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు బోయినకుమార్ రెండు లక్షల నగదు అండ్ దయ్యు డామన్‌లో సన్మానంతో పాటు మన రాష్ట్రానికి మన జిల్లాలోని రాయపర్తి మండల కేంద్రానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గాను రాయపర్తి మండల కేంద్రంలో మోపా ఆధ్వర్యంలో రాయపర్తి మండలంలోని మెప కార్యవర్గం రాష్ట్ర కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అతిథిగా మైలారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘ అద్యక్షుడు బోయిన కుమార్, స్వామి, జిల్లా ఉపాధ్యఓఉలు చెవ్వ సతీష్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్రంలోని మండల అధ్యక్షులు సోడెపు శ్రీనివాస్, ఉపాధ్యఓఉలు కొమ్ము ప్రభాకర్ మండల కార్యదర్శి కనుకుట్ల సతీష్, ముదిరాజ్ అలాగే గ్రామ మండల కార్యవర్గం తరుపున సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామంలో మత్స్యకారులందరు అలాగే మహిళ గ్రామ మత్స్యకారులందరు వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు చెవ్వ యాకయ్య, ముదిరాజ్ కనుకుంట్ల సంతోష్‌ముదిరాజ్, ముద్రబోయిన సుధాకర్ ముదిరాజ్, ముద్రబోయిన జై ముదిరాజ్, రుద్రవీణ నాగరాజు, ముదిరాజ్ జై ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ కార్మిక సమాఖ్య(టీకేఎస్)

**ఉమ్మడి వరంగల్ జిల్లాల సదస్సును విజయవంతం చేయాలి**



*రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*

తొర్రూరు మండల కేంద్దరంలోని డిసెంబర్ 28న తెలంగాణ కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లాల సదస్సు ను విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి వాషపాక రాజు కోరారు. ఆదివారం రాయపర్తి, మండల కేంద్రంలోని అంబేడ్కర్, బాపూజగ్జీవన్‌రామ్, విగ్రహాల వద్ద తెలంగాణ కార్మిక సమాఖ్య మండల శాఖ ఆధ్వర్యంలో బాపూ జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల అర్పించిన అనంతరం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికి రైతు సంక్షేమ పతకాలు అమలు చేయాలని రైతుబందు పథకం 10 ఎకరాల నుండి అరగంట వరకు పరిమితం చేయాలని, రైతుబీమా ఇవ్వాలని, భూమి లేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. కార్మికులంతా ఒక్కటే ఒక్క రోజు పనిచేయకుంటే దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో ఉన్న పోడు భూములను తక్షణమే పట్టాలు ఇవ్వాలని గత కార్మికుల సమస్యలను వెంటనే పరిషక్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెంగాణ కార్మిక సమాఖ్య అధికార ప్రతినిధి మంద మైసయ్య, రాయపర్తి మండల అధ్యక్షుడు కొంద్ర వెంకన్న, ఉపాధ్యక్షుడు జలగం రవి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు చిలుముల సుధాకర్, వశపాక బాబురావు, ఇల్లెందుల సమ్మయ్య, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన దొమ్మటి యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కౌడిన్య యూత్ యువజన సంఘం నాయకులు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోద్దైర్యం కల్పించారు. కౌడిన్య యువజన సంఘం అధ్యక్షులు బండ్ల గూడ, బాలరాజు, సభ్యులు మంజుల, అశోక్, నాలం సాయి, వేణు, రవి, అశోక్, నరేష్, కౌడిన్య యూత్ సోషల్, మీడియా బాలగాని వెంకటేష్, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్స్ రెజ్లింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

*కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 27 - ప్రభాతవార్త:*



జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ పర్యవేక్షణలో ఆదివారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో సీనియర్ రెజ్లింగ్ జట్టును ఎంపిక చేసేందుకు ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పుఓటీల్లో జిల్లా పలు ప్రాంతాలనుంచి సుమారు 25 మంది క్రీడాకారులు పాల్గొనగా పలు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో తలపడి అత్యంత ప్రతిభ కనపర్చి వివిధ స్థాయిలలో గెలుపొంది పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశ్ర్రుహుస్సేన్ తెలిపారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలి: కామేష్

*కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:*

గత నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలను రక్షణ లేకుండా పోయిందని, యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్న పట్టించుకునే నాధుడే లేదని, పైగా కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు అక్రమార్కులకు వంత పాడుతూ అడ్డదారిలో సొమ్ము చేసుకుంటున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి 28వ వార్డులోని రామాటాకీస్ గేట్ ఎదురుగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ అక్రమ నిర్మాణం వైపు చూడొద్దని, ఆ ప్రజా ప్రతినిధి అధికారులకు హుకుం జారీ చేసినట్లు సదరు వ్యక్తులు బహిరంగంగానే చెప్పుండటం చూస్తుంటే ఈ అనుమానాలకు బలం చేకూరుతుందని ఆరోపించారు. దీన్నిబట్టి నియోజకవర్గంలో పరిపాలన ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవాలని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరారు. మాలోత్ వీరు నాయక్, నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, కటుకూరి శేషయ్య, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.



## లలిత ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ప్రారంభించిన సర్పంచ్

*శాయంపేట, నవంబరు27 ప్రభాతవార్త :*



మండలంలోని గట్లకనిపర్తిగ్రామంలో వరంగల్ ములుగురోడ్డులోని లలితా ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణం మార్పు చలికాలం మొదలుకావడంతో ప్రజలు వ్యవసాయ కూలీలు రైతులు పనులు దినం అయినందు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆస్పత్రుల్లో చూపించుకోలేక అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు జలుబు, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండడంకోసం డాక్టర్ డి.మహేశ్వర్ ఎంఎస్ ఆర్థోపెడిక్, డాక్టర్ నితిన్ పాల్ సమక్షంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 200మందికి పైగా వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి బృందం, ఉపసర్పంచ్ బోడకుంటి సురేష్, వార్డుసభ్యులు, గ్రామస్థులు, చింతం రాజేందర్, బొమ్మకంటి రాజేందర్, సురేష్, సాగర్, నరేష్, ధనుంజయ్, మల్లయ్య పాల్గొన్నారు.

## చిన్నారి బేబిని ఆశీర్వదించిన జడ్పీచైర్‌పర్సన్ గండ్రజ్యోతి

*శాయంపేట, నవంబరు27 ప్రభాతవార్త :*



మండలంలోని తహరపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రేణికుంట్ల సదయ్య కుమారుడు రేణికుంట్ల సుధీర్-మౌనికలకు జన్మించిన బేబిని హన్మకొండలోని మిషన్ ఆస్పత్రిలో జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి చూసి ఆశీర్వదించి తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట రేణికుంట్ల భరత్, రేణికుంట్ల సుధీర్, కొమ్ముల రమ రేణికుంట్ల ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## నేడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు27 ప్రభాతవార్త :*

కేయూ దూరవిద్య కేంద్రం ప్రాంగణంలో మహాత్మాజ్యోతిరావుపూలే 132వ వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు సోమవారం ఉదయం 9.30గంటలకు పూలమాల కార్యక్రమం ఉంటుందని బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేయూ ఉపకులపతి ఆచార్య టి.రమేష్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆచార్య కె.మురళిమనోహర్ తదితరులు హాజరవుతారని తెలిపారు.




## ఉప్పువీరస్వామి కుటుంబాన్ని పరామర్శించిన కీర్తిరెడ్డి

*శాయంపేట, నవంబరు27 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో ఇటీవల కాలంలో మృతిచెందిన ఉప్పువీరస్వామి కుటుంబాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి పరామర్శించారు. ఆమె వెంట నాయకులు రాయరాకుల మొగిలి, గడ్డం రమేష్, నరహరి, శెట్టి రామకృష్ణ, ఎర్ర రాకేష్‌రెడినడ, మామిడి సుదర్శన్, బాసని నవీన్, కోమటి రాజశేఖర్,కొడపాక సంజీవరావు ఉన్నారు.

## నేడు డాక్టర్ కె.బాలగోపాల్ స్మారక ఉపన్యాసం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు27 ప్రభాతవార్త :*

12వ డాక్టర్ కె.బాలగోపాల్ స్మారక ఉపన్యాస కార్యక్రమం నవంబరు 28(సోమవారం) ఉదయం 11గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో పూర్వపు సోషల్ సైన్స్ డీన్ విశ్రాంత ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య కె.శ్రీనివాసులు నేషనలిజం అండ్ ది క్వెస్చన్ ఆఫ్ రైట్స్ సం దేరిటికల్‌రిప్లెక్షన్స్ అనే అంశంపై చేస్తారని, వైస్‌ఛాన్సరల్ ఆచార్య టి.రమేష్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని, బోధనా బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఉత్తమ అవార్డు పొందిన టు డిపో డ్రైవర్లకు కండక్టర్లకు ఘణ సన్మానం

*సంగెం, నవంబర్ 27, ప్రభాతవార్త*



వరంగల్ టు డిపోకు చెందిన 11 మంది ఉద్యోగస్థులకు హన్మకొండలోని 2డిపో ఆవరణలో డిపో మేనేజర్ కే. సత్యనారయణ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎస్ఆర్‌టీసీ వరంగల్ జిల్లా రీజనల్ మేనేజర్ జే.శ్రీలత ముఖ్య అతిథులుగా టీఎస్ఆర్‌టీఎస్ వరంగల్ జిల్లా రీజనల్ మేనేజర్, జే.శ్రీలత ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. 2 డిపోకు చెందిన 11 మంది ఉద్యోగస్థుల్లో డ్రైవర్లు కండక్టర్లు కేఎంపీఎల్ డిజిటల్, ఓఆర్‌ను అత్యధిక సాధించిన ఉత్తమ ఉద్యోగులుగా అవార్డ్ పొందిన వారిలో గట్ల శ్రీనివాస్, రవీందర్, విఎస్ రెడ్డి, సుమలతలను రీజనల్ మేనేజర్ శ్రీలత, ప్రసంష పత్రంతో పాటు క్యాష్ అవార్డ్ అందిస్తూ వారిని అత్యంత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ వరంగల్ డిపోకు చెందిన ఉద్యోగులు విధి నిర్వహణలో తమ లక్ష్యయాన్ని సాధించి ఉత్తమ ఉద్యోగులుగా అవార్డ్ సాధించడం గర్వనీయమని, వీరితో పాటు తోటి ఉద్యోగసిబ్బంది ఉత్తమ అవార్డులు సాధించి ఆర్‌టీసీకి లాభాలు తీసుకురావాలని కోరారు. ఆర్‌టీసీ మనుగడలో ఉద్యోగస్థులే ముఖ్య కీలక పాత్రులని కొనియాడారు. ప్రతి సంవత్సరం ఆర్‌టీసీకి లాభాలు సమకూర్చే ఉద్యోగస్థులను ఉత్తమ అవార్డులకు ఎంపిక చేయబడుతారని తెలపారు. అనంతరం డిపోలోని బస్టాండ్ ఆవరణలో గల స్థితి గతులపై పలు సమస్యలను డిపోమేనేజర్ సత్యనారాయణ సీఐ నజియా సుల్తానాను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వీరయ్య, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిథులు కల్పన సుదర్శన్ డిపో సిబ్బంది, భద్రయ్య, సతీష్ ప్రసాద్, డీఐ స్వామి, సీఆర్‌సీ శ్రీధర్, జయ, తదితరుల ఉపాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలి


*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు బీసీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హంటర్ రోడ్ శాయంపేట సెంటర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం సునిల్ మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్లు 27 నుండి 50 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని, బీసీ కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు పెరిగిన జనాభకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. 1932 తర్వాత ఇప్పటి వరకు బిసి కులగణన ఎందుకు చేయలేదో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, రాజశ్వేర్, రోహిత్, దినేష్, శంకర్, మహేందర్, గణేష్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుల రామారావును సన్మానించిన ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఆరెపల్లె గ్రామ సర్పంచ్ ఆరె కుల ముద్దుబిడ్డ సౌమ్యుడు బుర్గులు రామరావు సర్పంచ్‌ల ఫోరం హనుమకొండ జిల్లా కోశాధికారి ఇటీవల ఎన్నికైన సందర్భంగా, జిల్లా కేంద్రంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ పక్షాన సన్మానించడం జరిగింది. బూర్గుల రామారావు భవిష్యత్తుఓ మరిన్ని ఉన్నత పదువుల అదిరోహించాలని కమిటీ సభ్యులు భవనా మాతను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్‌రావెఉ, ముఖ్య సలహాదారులు పేర్వాల లింగమూర్తి, వాడికారి బాబు, కుడ్ల మనోహర్, కోశాధికారి సిందె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొల్లూరి కండేరావు, గురుజాల నిరంజన్‌రావు, కరాబు రాజేశ్వర్‌రావు, సిందె చందర్‌రావు, నాగుర్ల సంతోష్, సహాయ కార్యదర్శిలోనె దీపక్‌జీ, హింగే భాస్కర్, లోనె రాజేందర్, అంబీరు శ్రీనివాస్, వాడికారి లక్ష్మణ్‌రావు, తుమ్మనపల్లి రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతికి సంతాపం తెలిపిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

*పోచమ్మమైదాన్, నవంబర్ 27, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గానికిచెందిన మంద సారంగపాణి గౌడ్ ఆదివారం గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు వెంటనే ఆయన నివాసానికి వెళ్లి వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలి

*దుగ్గొండి, నవంబర్ 27, ప్రభాతవార్త*

నేత్రాలకు ఎలాంటి వ్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సత్యసాయి సేవా సమితి జిల్లా విద్యా కోఆర్డినేటర్ కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి ఉచితంగా కండ్ల జోడును పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చేరాలు మాట్లాడుతూ కంటిలో నలకలు రాకుండా చూసుకోవాలన్నారు. ఇలాంటి ఉచిత శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సత్యసాయి సేవా సమితి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, సాయిభజన కోఆర్డినేటర్ తొగరు వెంకటేశ్వర్లు, డాక్టర్ గుళ్లపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## 12వ రోజు కొనసాగిన మండల పూజ మహోత్సవం

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త



పట్టణంలో ఆదివారం శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా కార్యనిర్వహణలో 12వ రోజు కొనసాగుతున్న మండల పూజ మహోత్సవం ఏర్పాటులో అన్నదాతలుగా శ్రీరాంగం పుష్ప, ఇరుకుల్లా శ్రీధర్ శ్రీలత, వరంగల్ వాస్తవ్యులు అడ్డగట్ల రాజేందర్ మాధవి, మహేష్ కుమార్, గుడిమల్ల ఎల్లన్న, సునీత, వేంగళ బిక్షపతి రమ, రోహిత్, రోహిణి, నల్లెడ సతీష్, రచన, హిందు, చీరాల నగేష్, సత్యసాయి, తేజస్వి, నాగ హరిప్రియ, మోత్కూరి రాఘవులు, రాధా, గుగులోతు అమరేందర్నాయక్, గీతాంజలి, పూజిత్నాయక్, రాస్యశ్రీనాయక్, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ హైదరాబాద్ గంట శ్రీనివాస్రెడ్డి, గౌతమి, సహర్స రెడ్డిలు అయ్యప్ప దేవాలయం సన్నిధానంలో చైర్మన్ బహూకరించిన నూతన వస్త్రాలు ధరించి, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ రవీందర్, అనంతుల రాము, దొడ్డ వేణు, మల్యాల రాజు, బీరం రవీందర్రెడ్డి, అపరాధపు కుమారస్వామి, అప్పల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మోకుదెబ్బ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులుగా అనంతుల రమేష్‌గౌడ్

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త




గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ కార్యాలయంలో జరిగిన పొలిట్ బ్యూరో కమిటీ సమావేశంలో నూతనంగా వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌ని పొలిట్ బ్యూరో సభ్యులు జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ కార్యదర్శి జనరల్ రాగుల సిద్ధి రాములుగౌడ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్‌గౌడ్ పొలిట్ బ్యూరో సభ్యులు హైకోర్టు న్యాయవాది బాలసాని సురేష్‌గౌడ్, ఏవీ భలేషంగౌడ్, ముత్యం నర్సింహులుగౌడ్, కేసరి ఆంజనేయులుగౌడ్, సిపతి లింగాగౌడ్, పొలిట్ బ్యూరో సమావేశంలో ఏకగ్రీవంగా రమేష్‌ను ఎన్నిక చేశారు. వరంగల్ జిల్లాలో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న రమేష్‌గౌడ్ సేవలు రాష్ట్ర, దేశవ్యాప్తంగా ఉపయోగించుకోవడం కోసం ఉన్నత స్థాయి ఐన పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమించడం జరిగిందని జాతీయ కమిటీ సభ్యులు తీసుకొని రమేష్‌గౌడ్‌ను పొలిట్ బ్యూరో సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

# భూమి రాజ్యం సంపద మొత్తం దొరల చేతుల్లోనే ఉంది

## డీఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారధన్ మహరాజ్

నెక్కొండ, నవంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణలో భూమి, రాజ్యం, సంపద కేవలం రెడ్డి, వెలమ దొరల చేతుల్లోనే ఉందని డీఎస్‌పి(దళిత్ శక్తి ప్రోగ్రామ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారధన్ మహరాజ్ ఆరోపించారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కొనసాగిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్యం పాదయాత్రలో భాగంగా మాట్లాడారు. వందకు పదివేల మంది లేని అగ్ర కుల నాయకులు రాజ్యాన్ని ఏలడమేమిటని ప్రశ్నించారు. వందకు తొంబై మంది ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాధికారంలోకి రావడం కోసమే ఈ పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర అని అన్నారు. ఊళ్లో ఐదు శాతం లేని రెడ్డి వెలుమలు ఊరికి నాయకులైయితే 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు కుల సంఘాలకు నాయకులు కావడం విడ్డూరంగా ఉందని మనం కుల సంఘాలకు నాయకులు కాదు ఈ దేశానికి నాయకులు కావాలన్నారు. ఇప్పటి వరకు ఈ దేశంలో రాష్ట్రంలో టీబీ రోగంతో పౌష్టికాహారం లేక రక్తహీనతతో లక్షలాది మంది చనిపోతున్నది అట్టడుగు వర్గాలేనని ఆవేదన వ్యక్తం చేశారు. నిరక్షరాస్యత, నిరుద్యోగం, బాల కార్మిక వ్యవస్థ కూడా మన వర్గాలదేనని అన్నారు. మన రాజ్యమే వస్తే ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లును సాధించు కోవచ్చునన్నారు. కొన్ని అగ్రవర్ణ పార్టీలు రాజ్యాంగాన్ని తీసేసి కుట్ర చేస్తున్నారని రాజ్యాంగాన్ని రక్షించడానికి డీఎస్పి ఉద్యమం బయలుదేరిందన్నారు. సబ్బండ కులాలన్నీ ఏకమై డీఎస్పి జెండా కిందికి రావాలని రాజకీయ చైతన్యంతో ఓటు చైతన్యంతో మన ఓటు మన ప్రభుత్వాన్ని సాధించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రమేష్, లక్ష్మణ్, కృష్ణనాయక్, జిల్లా అధ్యక్షులు సుమన్, రొడ్డ మురళీకృష్ణ, నరేష్, హరీష్, ప్రశాంత్, వెంకన్న, వెంకటేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను రక్షించాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములను రక్షించాలని సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. నర్సంపేటలోని అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నప్పటికి ఆ భూములను కొంత మంది రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని ఆభూముల మీద ఇంటి నెంబర్లు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకున్న పరిస్థితి నర్సంపేటలో ఉందని అన్నారు. ఇట్టి భూములను కొంత మంది రెవిన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తొత్తులుగా వ్యవమరిస్తూ వారికి అనుకూలంగా రికార్డులను మారుస్తూ ప్రభుత్వ స్థలాలను వారికి దాసోహం చేసే పద్దతుల్లో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వ స్థలాలకు తప్పుడు పత్రాలను సృష్టించి మున్సిపాలిటిలలో ఇల్లు లేకున్నా ఇంటి నెంబర్లు తీసుకొని అప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని అన్నారు. పట్టణంలో ఉన్న గ్రీన్ లాండ్స్‌ని కొంత మంది అక్రమించుకొని ఆ భూముల పేరు మీద కూడా మున్సిపాలిటీలో ఇంటి నెంబర్లు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఇలాంటి పద్దతుల్లో నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతుంటే అమ్మకాలు కొనుగోలు జరుగుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా నర్సంపేట రెవిన్యూ అధికారులు స్పందించి పట్టణంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో ప్రభుత్వ స్థలాల బోర్డులు ఏర్పాటు చేయాలని ఫినిషింగ్ పెట్టాలని, లేకపోతే సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో జెండాలు పాతి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గుజ్జుల ఉమా, అనంతగిరి రవి, నర్సంపేట పట్టణ నాయకులు, గడ్డమీది బాలకృష్ణ కందికొండ రాజు, జగన్నాథం కార్తిక్, ఇప్ప సతీష్, ఎండి ఘని, అంబి రవి, మేరగుర్తి రమేష్, పులిచేరు చందు, కోట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శంగా నిలిచిన గ్రామస్తులు

చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

ఎలాంటి తారతమ్య బేదాలు లేకుండా ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడు తాము అండగా నిలుస్తామని మనోధైర్యాన్ని కల్పిస్తూ మరోసారి మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పవచ్చు. గతంలో సైతం ఎంతో మందికి చేయూనందించిన గ్రామస్తులు అదే రీతిలో బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన గుల్లపెల్లి నాగరాణి, అనే మహిళా ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే భర్త సాంబయ్య అనారోగ్యానికి గురికాగా ఇద్దరు కూతుళ్ల శ్రావణి, సిందులు బిక్కు బిక్కుమంటూ ఉండిపోయారు. ఇట్టి విషయాన్ని వార్త పత్రికలో వచ్చిన కథనాన్ని చూసిన గ్రామానికి చెందిన ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, దాతలు వాట్సాప్ గ్రూప్ ద్వారా ముందుకు వచ్చారు. ఈ గ్రూప్ ద్వారా సుమారు 200ల మంది దాతలతో రూపాయలు 3లక్షలు జమ చేశారు. అట్టి డబ్బులను వారి కూతుళ్ల పేరా పోస్టాఫిస్‌లో ఫిక్స్‌డు డిపాజిట్ చేసిన పత్రాలను గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, స్థానిక ఉపాధ్యాయులు పులి దేవేందర్‌లు, దాతలతో కలిసి వారికి అందించారు. కొద్ది రోజుల్లోనే పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి సహకారం అందించడం పట్ల బాధిత కుటుంబంతో పాటు బందువులు సంతోషాన్ని వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామస్తులు ఎల్లప్పుడు ఇలానే ఐక్యను చాటుకోవాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు గ్రామాభివృద్ధిలో సైతం భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసాని రమేష్, ఊడ్గుల శ్రీనివాస్, మాడ్గుల కుమారస్వామి, గుల్లపెల్లి స్వామి, పరికి మదుకర్, కుక్కల సతీష్, ఎండి బాషుమియా, రుద్ర రాజు, గుల్లపెల్లి వెంకన్న, ముంతుర్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



# నాటి జ్ఞాపకాలే నేటి తీపి గుర్తులు

నెక్కొండ, నవంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 1987- 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బ్యాచ్ పూర్వ విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పురవీదుల్లో కార్లతో, బైకులతో ర్యాలీ నిర్వహించారు. పాఠాలు బోధించిన గురువులకు సన్మానం చేశారు. పేదరికంలో ఉన్న స్నేహితురాలికి రూ.27వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్‌లో పాఠశాలకు లక్షరూపాయల శాశ్వత పనులు చేయుటకు తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో లోడి ఎస్.పవన్‌కుమార్, పెండ్యా హరి, ప్రసాద్, కొమ్ము రాజేందర్, తోట కృష్ణ, తాళ్లూరి నరసింహస్వామి, ఇండ్ల రవి, బోనాల సాంబయ్య, చీకటి రవి, వి.రమణ, బాలు, సర్వేశ్, ఎం. అరుణ, భూక్య వీరమ్మ, వసంత, ధనలక్ష్మి, స్వరూప, నీలరాని, పద్మ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన దళితులకు అందని ప్రభుత్వం పథకాలు

### దళిత ప్రైవేటు టీచర్ నాగెల్లి బాబు

*ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :*

ప్రభుత్వం దళితుల కోసం రూపొందిస్తున్న పథకాలు అర్హులైన వారికి అందడంలేదని ములుగు మండలంలోని బరిగలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత ప్రైవేటు ఉపాధ్యాయుడు నాగేల్లి బాబు ఆవేదన భరితంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు లేఖ ద్వారా తెలిపారు. సిఎం కేసిఆర్ ఎంతో మంచి ఉద్దేశ్యంతో ప్రవేశపెడుతున్న పథకాలు అర్హత కలిగిన వారికి అందడంలేదని ఆయన ఆవేద చెందారు. తాను ఓ నిరుపేద దళితుడిని అని తాను ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోలేదని తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత ్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఏ ఒక్కటి కూడా తీసుకోలేదని, ఎలాంటి చర, స్థిరాస్తులు లేవని, కనీసం ఉండటానికి స్వంత ఇళ్లు కూడా లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధుకు తాను దరఖాస్తు చేసుకున్నప్పటికీ తనకు ఇవ్వడం లేదని, అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టు తిరిగిన తనకు దళిత బంధు మంజూరు చేయడం లేదని ఆయన వివరించారు. గతంలో డబుల్ బెడ్రూం ఇళ్లు, 3 ఎకరాల భూమి ఉన్న వారికి కూడా దళిత బంధు ఇచ్చారని అన్నారు. తాను చదువుకున్న నిరుపేదనని, గత 30 ఏళ్లుగా ప్రైవేటు స్కూల్ టీచర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన తెలిపారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, 3 ఎకరాల భూమి, దళిత బంధు పథకంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారించి అర్హులైన దళితులకు న్యాయం చేయాలని నాగేల్లి బాబు మంత్రిని పత్రికా ముఖ్యంగా కోరారు.



# మేడారంపై నిర్లక్ష్యమెందుకో ...?

**-భక్తుల సమస్యల పట్ల ఏ మాత్రం పట్టింపేదీ**

**-గద్దెలపై నీడ లేకుండా టార్భిన్‌లు కిందకు పడిపోతుంటే**

**-గద్దెలపై కంకవనం కిందకు వరిగినా చూడకపాయే ..**

**-మినీ మేడారానికి ముహూర్తం ముంచుకొస్తుంది**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా పేరుపొందిన మేడారం జాతరపై నిర్లక్ష్యమెందుకోనని భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తులకు కొంగుబంగారమైన శ్రీమేడారం సమ్మక్క సారలమ్మల దేవతలను మొక్కులు సమర్పించే భక్తులు రోజురోజుకు పెరుగుతున్నారు. పొరుగురాష్ట్రాల నుండే కాకుండా దేశ విదేశాల నుండి వేలాదిగా తరలివస్తున్నారు. గద్దెల వద్ద కిటకిటలాడి కిక్కిరిసిపోతున్నారు. భక్తులకు నీడ కల్పించేందుకు ఎండోమెంట్ అధికారులు వేసిన టార్భిన్‌లు కిందకు పడిపోతున్నాయి. అంతేకాకుండా సమ్మక్క దేవతకు మొక్కబడిగా ఏర్పాటు చేసిన కంకవణం కిందకు ఒరిగిపోతున్న పట్టించుకోవడం లేదని అంటున్నారు. గద్దెల ప్రాంగణంలో భక్తులకు త్రాగునీరు కరువయ్యాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మహాజాతర అనంతరం మినీ మేడారానికి మూడు నెలలకు మందుగానే జాతర తేదీలు ప్రకటించాల్సి ఉంది. ఫిబ్రవరిలో జరుగుతుందని, గత నెల కిందనే జిల్లా కలెక్టర్ ఆయా అధికారులకు ప్రతిపాదనలు పంపాల్సిందిగా ఆదేశించెను. పనులు చేపట్టేందుకు గాను నిధులు మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి ఇంకా మూడు నెలలో ఉన్నప్పటికి భక్తుల రద్దీ పెరుగుతున్నది. గద్దెల వద్ద భక్తులు సౌకర్యాలు కల్పించేందుకు ఎండోమెంట్ అధికారులు స్థానికంగా ఉండాలని, ఆఫీసు ఇక్కడ అధికారులు అక్కడ అనే చందంగా ఎండోమెంట్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మంత్రులు ఎన్నో దఫాలుగా స్థానికంగా ఉండాలని చెప్పినప్పటికి పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారని భక్తులు అంటున్నారు. ఆఫీసు మేడారంలో ఉండగా అధికారులు మాత్రం హన్మకొండలో ఉంటున్నారని, కేవలం సిబ్బంది మాత్రమే ఇద్దరు, ముగ్గురు ఉంటున్నారు. ఎవరైనా ముఖ్య అధికారి వస్తే ఈవో లేకపోవడంతో పూజారులే ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు.



# జంపన్నవాగు వద్ద ... జర భద్రం ...!!

**-పారిశుద్ధ్యం లోపించడంతో భక్తులు ఇక్కట్లు**

**-అధికారులకు పట్టింపులేకనే భక్తులకు తిప్పలు**

**-ఎండోమెంట్ అధికారులు కన్నెత్తి చూడకపోయే**

**-నల్లాల కింద జారిపడి నలుగురికి గాయాలు**

**-ఐటిడిఏ అధికారులైనా పట్టించుకోవాలె**

**-కళ్యాణమండపంలో హెల్త్‌క్యాంపు లేనట్లేనా ..?**



*తాడ్వాయి, ప్రభాతవార్త :*

భక్తులు స్నానాలు చేసేందుకు జంపన్నవాగు వద్ద జరభద్రంగా ఉండాలని స్నానాలు చేసేందుకు వచ్చిన భక్తులు అంటున్నారు. ఆదివారం రోజున మేడారం తరలివచ్చిన భక్తజనం జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్ళెను. నల్లాల కింద స్నానాలు చేస్తుండగా నీరు నిల్వ చేరి పాకురు పట్టి ఉండెను. చెత్తా చెదారం కూరికునిపోయి ఉండడంతో కాలిజారి నలుగురు భక్తులు కిందపడ్డారు. కాళ్ళకు, చేతులకు గాయాలయ్యాయి. భక్తుల వద్దకు వెళ్ళిన విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ సమస్యను అధికారులు పట్టించుకోవాలని, నల్లాల కింద చెత్తాచెదారం నిల్వ చేరి పాకురు పట్టిందని, కింద పడిన నలుగురు భక్తులకు దెబ్బలు తగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు వేలాదిగా మేడారం వస్తున్న భక్తులకు దేవతల దర్శనానికి ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్తున్నారు. మెట్లపై ఏర్పాటు చేసిన నల్లాల కింద స్నానాలు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.






# అగ్రనేతలపైనే గురి ..?

**-పిఎల్‌జీవో వారోత్సవాలకు ముందుగానే ముప్పు వాటిల్లెను**

**-ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్**

**-ఈ ఘటనలో నలుగురు హతం**

**-గుట్టపై భద్రతబలగాలను చుట్టుముట్టిన భద్రత బలగాలు**

**-ఎదురుకాల్పుల్లో పిట్టల వలె హతమైన నక్సల్స్**

**-అప్రమత్తమైన పోలీసు, ఉన్నతాధికారులు**

**-జిల్లాలో హై ఎలర్ట్ ప్రకటించిన పోలీసు బాసులు**

**-నేటి నుండి పిఎల్‌జీఏ వారోత్సవాలు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజాజీవనం ప్రశంతంగా ఉన్నప్పటికి మావోయిస్టు నక్సల్స్ తరుచూ ఏదో ఒక సంఘటనకు పాల్పడుతుందగా అప్రమత్తమైన పోలీసుబాసులు తెలంగాణ సరిహద్దుల్లో పోలీసు బలగాలను మొహరించారు. ఇదిలా ఉండగా ఈ నెల 28 నుండి పిఎల్‌జీవో వారోత్సవాలను నిర్వహించాలని మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీలు, కేంద్ర కమిటీ ప్రతినిధులు బహిరంగంగానే ప్రకటించారు. ఈ క్రమంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా సరిహద్దులో దండకారణ్యం అడవుల్లో గుట్టపై మకాం వేసి వారోత్సవాల నిర్వహణకు గోదావరి దాటి వెళ్ళాలని ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలను భాగస్వాములను చేయాలని, వ్యూహారచన చేస్తున్న క్రమంలో పక్కా సమాచారం అందడంతో భద్రత దళాలు ఆ గుట్టను చుట్టుముట్టాయి. మావోయిస్టు నక్సల్స్ వేసిన మకాంను భద్రత బలగాలు చక్రబంధంలో బంధించినట్లుగా వ్యవహరించడంతో ఇరువర్గాల మధ్యన హోరాహోరీ కాల్పులు జరిగాయి. తప్పకుండా అగ్రనేతలు ఈ గుట్టపై ఉన్నారనే నమ్మకంతో పోలీసు బలగాలు విరుచుకుపడ్డాయి. నక్సలెట్‌లు భారీ మొత్తంలో ఉండడంతో పోలీసు బలగాలు తుపాకుల గుండ్ల వర్షం కురిపించారు. దీంతో తుపాకీ తూటాకు బలైన నక్సలెట్‌లు నేలకొరికి హతం అయ్యారు. ఈ సంఘటనలో భారీ మొత్తంలో కీలక సమాచారం, ఎస్ఎల్ఆర్ తుపాకులు, 303 తుపాకులు, ఏకే47 తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ములుగు, కరీంనగర్ జిల్లాలో జరిగిన సభ్యులు కానీ అగ్రనేతలు కానీ ఎవరైనా ఉన్నారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఎదురుకాల్పుల్లో తప్పించుకుపోయినా నక్సలెట్‌ల కోసం అడవులను జల్లెడ పడుతున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి జిల్లాలో పోలీసు బాసులు జిల్లాలో హై అలర్ట్ ప్రకటించారు. అన్ని పోలీసుస్టేషన్‌లను అప్రమత్తం చేశారు. ఈ నెల 28 సోమవారం నుండి పీఎల్‌జీవో వారోత్సవాలు జరగనున్నాయి. దీనికి ముందుగానే పోలీసులు వారోత్సవాలు జరగకుండా ఎదురుదెబ్బ తగిలేవిధంగా ఎన్‌కౌంటర్ చేసి కోలుకోలేకుండా చేశారు.

# కొమురం భీం విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మాణం

*ములుగు, నవంబర్ 27, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో కొమురం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ములుగులోని ఉద్యోగుల విశ్రాంతి భవనంలో శుక్రవారం ఆదివాసీ ఉద్యోగులు. ప్రజాప్రతినిధులు, యువకులు అందరు పాల్గొని తీర్మానం చేయడం జరిగింది. విగ్రహం ఏర్పాటుపై ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మంకిడి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ములుగు జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య హాజరయ్యారు. విగ్రహం ఏర్పాటులో ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా తమవంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి వజ్జ నరసయ్య, సర్పంచులు స్వామి, సదానందం, వెంకటస్వామి, యూత్ కాంగ్రేస్ నాయకులు మంకిడి పూర్ణచందర్, తుడుందెబ్బ నాయకులు అర్రెం నారాయణ, వజ్జ రాజు, ఈక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ పరిపాలన తెలంగాణకు శ్రీరామ రక్ష

- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపలన శ్రీరామ రక్ష అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాంనగర్‌లోని నిత్య బాంక్వెట్ హాల్లో జరగగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంజన్న గుడి లేని ఊరు లేదు. కేసీఆర్ సంక్షేమ ఫలం అందని ఇల్లు లేదని ఈ సందర్భంగా ఆయన వాఖ్యానించారు. మన రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి మరింత ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు తెలంగాణ రాష్ట్రానికి ప్రస్తుత తెలంగాణ రాష్ట్రానికి స్పష్టమైన తేడా కనిపిస్తుందని ఆయన అన్నారు. రాభోయే రోజుల్లో ఒకవైపు ప్రభుత్వ పథకాలను మరో వైపు పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, రైతు ఋణవిమోచన కమీషనర్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు లక్ష్మీదేవిపేటలో మెగా హెల్త్ క్యాంపు

స్వచ్ఛందంగా ఏర్పాటు చేస్తున్న లయన్స్ క్లబ్

హాజరుకానున్న ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య

**వెంకటాపూర్, నవంబర్ 27, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట లో లయన్స్ క్లబ్ హన్మకొండ ఆధ్వర్యంలో ఈ నెల 28 మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తు_న్నట్లు లయన్స్ క్లబ్ ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ మేరుగు బాబు యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలు మెగా హెల్త్ క్యాంపుకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రాపర్టీషోకు హాజరైన ఎమ్మెల్యేలు అరూరి, చల్లా



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** హన్మకొండ హరిత హోటల్‌లో నమస్తే తెలంగాణ, తెలంగాణ టూడే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షో కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌కుమార్‌లతో కలిసి పాల్గొన్న తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, ఈ సందర్భంగా ప్రాపర్టీ షో లో ఏర్పాటు చేసిన స్టాల్లను సందర్శించారు.

# అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయాలి

- పేద వాడి ఇంటిని కూల్చి ప్రగతి భవన్ కట్టిన కేసిఆర్
- బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** పేదల సొంతింటి కలను నిజం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిరుపేదల ఇండ్ల నిర్మాణం కొరకు యోజన పథకం అమలు చేస్తే... తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కేసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి... పేదల డబ్బుతో తన ప్రగతి భవన్ నిర్మించుకొని పేదల సొంతింటి కళ నిరుగార్చడని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆరోపించారు. హనుమకొండ బాలసముద్రం ప్రెస్‌క్లబ్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. ఆదివారం అంబేద్కర్ నగర్ వద్ద నిర్మించిన ఇండ్లను బిజెపి కార్పొరేటర్లు, నాయకులతో కలిసి సందర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఏళ్ల గుడుస్తున్నా స్థానిక ప్రజా ప్రతినిధులు వారి యొక్క కమిషన్ల కొరకే వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయడం లేదు అని తీవ్రంగా విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకం విషయంలో ప్రభుత్వం వాగ్దానం చేసిన మేరకు పంపిణీ



చేయలేదని రాష్ట్రంలో ఇళ్లులేని బీపీఎస్ కుటుంబాలకు వీటిని ఇస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణం పూర్త చేసుకొని సిద్దంగా ఉన్నప్పటికి ఒక్క ఇల్లు కూడా లబ్దిదారులకు అందజేయలేదని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కంటే ఆడంబరాలు, ప్రచారాల పైనే కేసిఆర్ ప్రభుత్వం ఆధారపడుతోందని, టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలవుతున్నప్పటికి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అనే ప్రధాన హామిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేసిఆర్ అధికారాన్ని అనుభవిస్తున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. జనవరి ఒకటవ తేది వరకు నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను వారికి కేటాయించాలని లేని పక్షంలో ఒకవ తేదిన బిజెపి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల కోమల కిషన్, గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు దేశిని సదానందంగౌడ్, పాశికంటి రాజేంద్రప్రసాద్, డీ.అమర్నాథ్‌రెడ్డి, బైరి శ్రావణ్, తొపుచెర్ల అర్చన, మదుసూదన్‌రావు, కేతిరెడ్డి విజయలక్ష్మి, పుల్యాల రవీందర్‌రెడ్డి, జన్ను మధు, గంట దేవేందర్‌రెడ్డి, పుప్పాల రజనికాంత్, కందగట్ల సత్యనారాయణ, పెద్ది మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హతలున్నా పెన్షన్ మంజూరు కాకపాయే

-కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు

-పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు

-పెన్షన్ మంజూరి చేయాలంటూ బాదితుడి వేడుకోలు



**చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త:** అర్హులైన వారందరికి పెన్షన్లు మంజూరి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం అన్ని అర్హతలున్నా ఓ అభాగ్యుడికి పెన్షన్ మంజూరి కాక ఏళ్ల తరబడిగా నిరీక్షిస్తున్న దుస్థితి మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. గ్రామానికి చెందిన ముదురు కళ్యాణ్ అనే వ్యక్తి ఆటో డ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తూ ఈ ప్రాంతంలో ఎంతో మందికి సుపరిచితులు, అలాంటి వ్యక్తి ఒక్కసారిగా అనారోగ్యానికి గురయ్యారు. సుమారు ఐదు సంవత్సరాల క్రితం పక్షపాతానికి లోనై అనారోగ్యంతో కొట్టుమిట్లాడుతున్నారు. సదరు వ్యక్తి పెన్షన్ మంజూరి కోసం ముందుగా 2019లో సరం క్యాంపుకు వెళ్లగా వైద్యులు 80 శాతం వైకల్యం ఉన్నట్లు దృవీకరించారు. దాంతో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అధికారుల సూచనలతో బాదితుడు గత ఆగస్టులో మరోసారి సదరం శిబిరానికి హాజరయ్యారన్నారు. దీంతో పరీక్షించిన వైద్యులు 70 శాతం వైకల్యం ఉన్నట్లు దృవీకరణ పత్రాలు జారీ చేశారు.

**మంజూరి కాని పెన్షన్....:** కాగా రెండు పర్యాయాలు సదరం క్యాంపు ద్వారా పత్రం పొందిన నేటికి పెన్షన్ మాత్రం మంజూరి కాకపోయిందన్నారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. పెన్షన్ కోసం కార్యాలయాలు గ్రామపంచాయతీల చుట్టు ప్రదక్షణలు చేసినా చేస్తామని చెబుతున్నారే తప్పా ఎవరు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

**ఆర్థిక ఇబ్బందుల్లో కుటుంబం....:** కాగా కళ్యాణ్‌కు భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారన్నారు. అనారోగ్యానికి గురి కావడంతో ఇంటికే పరిమితం కాగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. మెరుగైన వైద్యం చేయించుకోలేక అటు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించలేక సతమతమవుతున్నారు. కనీసం పెన్షన్ మంజూరి చేసినా బాదితుడికి కొంత మనోధైర్యం కలిగేదంటున్నారు. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు స్పందించి బాదితుడికి పెన్షన్ మంజూరి చేయాలని వేడుకుంటున్నారు.

# మోషన్ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

- 1200 మంది విద్యార్థులు హాజరు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఐఐటి, మెడికల్ కోర్సు చదివే విద్యార్థుల కోసం మోషన్ ఐఐటి నీట్ కాలేజి ఆధ్వర్యంలో హన్మకొండ హంటర్ రోడ్డు మాస్టర్జీ డిగ్రీ, పీజీ కాలేజీలో నిర్వహించిన మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామ్‌కు విశేష స్పందన లభించిందని బ్రామచ్ మేనేజర్ వడ్లకొండ మేణుగోపాల్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఈ టాలెంట్ టెస్టుకు 10వ తరగతి చదువుతున్న 1200 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపాలరు. దేశంలోనే ఐఐటి, మెడికల్ కోచింగ్‌లో అగ్రగామి సంస్థ అయిన రాజస్థాన్ కోటా వారి మోషన్ ఐఐటి, నిట్ కాలేజి ఈ విద్యా సంవత్సరం హన్మకొండ నయీమ్‌నగర్‌లో ప్రారంభించబడుతుందని అన్నారు. ఈ ఎగ్జామ్స్‌కు సంబందించిన రిజల్ట్స్ డిసెంబర్ 30వ తేది రోజు ప్రకటిస్తారని ఈ ఎగ్జామ్స్‌లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు సా ్కలర్షిప్స్, ప్రైజ్ మనీ ట్యాబులు, మెమోంటో, మెరిట్ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో హన్మకొండ బ్రాంచ్ అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ చిర్ర గణేష్, కాలేజి స్టాప్ సుమన్, రాజు, విజయ్‌కుమార్, లింగారెడ్డి, కృష్ణంరాజు, రమేష్‌గౌడ్, గణేశ , రజిని అనిల్, శ్రీధర్ పాల్గొన్నారు.

# సాధన చేస్తే సాధించేది ఏది లేదు

**భూపాలపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త:** పట్టుదలతో శ్రమిస్తే ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చని వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గండ్ర జ్యోతి అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఉచిత శిక్షణ పొందుతున్న ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణ కార్యక్రమంను పరిశీలించిన అనంతరం బ్రెడ్డు, పాలు, కోడిగుడ్లు క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగాల కల్పన చేపట్టారని, లక్షా 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయటం జరిగిందని, మరో మారు 90 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశారని అన్నారు. జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను చేపట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచే కార్యక్రమంను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, టీబీజీకేఎస్ నాయకులు కొక్కుల తిరుపతి, నాయకులు కురిమిల్ల శ్రీనివాస్, పిల్లలమర్రి నారాయణ, మాదాసి శ్రీనివాస్, ప్రేమ్, ముత్తు, సాగర్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది బిజేపి ప్రభుత్వమే

### ..వరంగల్ జిల్లా బిజేపి కార్యవర్గ సమావేశంలో వక్తలు

### ..టిఆర్ఎస్ అక్రమాలపైనే బిజేపి పోరాటం

*వరంగల్ ప్రభాతవార్త నవంబర్ 27:*

వరంగల్ జిల్లా బిజేపి కార్యవర్గ సమావేశం తూర్పు నియోజక వర్గంలోని ఓ ప్రైవేట్ సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించి నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిది చందుపట్ల కీర్థిరెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుసుమ సతీష్ బాబు, విజయ చందర్ రెడ్డి, ఎడ్ల అశోక్ రెడ్డి, ఎర్రబెల్లి ప్రధీప్‌రావు, ఆకారపు మోహన్ లు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా బిజేపి శ్రేణులు మాట్లాడుతూ టిఆర్ఎస్ మోసాలకు తెలంగాణ ప్రజలు విసిగి పోయారని, రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజేపియే నని అన్నారు. దొరల పాలనకు త్వరలోనే ప్రజలు బుద్ది చెబుతారని అహంకార ప్రభుత్వానిక రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ ప్రజల నమ్మకం కోల్పోయిందని రాష్ట్రంలో దేశంలో బలమైన నాయకత్వం ప్రజల మద్దతు ఉన్న బిజేపి పార్టీనే కోరుకుంటున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి రావాలంటే ఇప్పటినుండే బూతు స్థాయినుండి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని. అదికార పార్టీ అక్రమ దాడులకు సిద్ధంగా ఎదురొడ్డి నిలబడాలని ప్రతి కార్యకర్తకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని కేంద్రంలో బిజేపి పార్టీనే అధికారంలో ఉందన్న విషయం గుర్తుంచు కోవాలని సూచించారు. రాష్ట్రంలో బిజేపి అధికారంలోకు రావడం కాయమని అందుకు ఉధాహరన ఇతర పార్టీల నుండి బిజేపి గూటికి చేరుతున్న నాయకులను చూస్తుంటేనే తెలుస్తుందని అన్నారు. దేశప్రదాని ప్రియతమ ప్రదాన మంత్రి నరేంద్రమోదీ విది విదానాలకు యావత్తు భారతదేశం ఆకర్శితులు అవుతున్నారని, అందుకే రాష్ట్ర స్థాయిలో బిజేపిలో చేరుతున్నారని అన్నారు. బూతు స్థాయినుండి జిల్లా స్థాయివరకు ప్రజా సమస్యలపై పోరాడాలని అధికార పార్టీకి అదే స్థాయిలో సమాదానం చెపాల్సిన అవసరం ఉందని టిఆర్ఎస్ ఇచ్చిన హామీలను చేసిన మోసాలను ప్రజల ముందు ఉంచాలని అన్నారు. టిఆర్ఎస్ అరాచకాలను మోసాలను బూతు స్థాయినుండె ఎండగట్టాలని అందుకు ప్రణాలికలను సిద్ధం చేసుకోవాని ప్రజావ్యతిరేక విధానాలపై న్యాయ పోరాటాలు చేయాలని అన్నారు. బిజేపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేయాలని దేశ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జలగం అనిత రంజితే, రత్నం పతీష షా, రేసు శ్రీనివాసు, బాకం హరిశంకర్, గాడిపెల్లి రాజేశ్వర్ రావు, పొట్టి శ్రీనివాస్ గుప్తా, ముత్తిరెడ్డి కేశవరెడ్డి ప్రసాద్, కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునాథ్ రెడ్డి, భైరి శ్యాం సుందర్, గటిక అజయ్‌కుమార్, మల్లాడి తిరుపతి రెడ్డి, బన్న ప్రభాకర్, వడ్డెపల్లి నరసంహులు, జిల్లా పతాదికారులు, వివిద మోర్చాల, మండల, డివిజన్ అధ్యక్షులు బిజేపి శ్రుణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్దలతో పోతన జయంతి వేడుకలు

*వరంగల్ ప్రభాతవార్త నవంబర్ 27:*

నగరంలోని ఎ.వి.వి. కళాశాలలో పోతన జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో ఆదివారం ఆచార్య ఎస్.ఎస్.వి.ఎన్ శర్మ అద్యక్షతన చిన్నతనంలో తాను పూర్వ విధ్యార్ధిగా చదివిన భాగవత పద్యాలు, నరసింహ అవతార ఘట్టాన్ని చదివి అలరించి అధ్యక్షత వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిదిగా ఆధ్యాత్మిక వేత్త దా.తాడేపల్లి పతంజలి పాల్గోన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ పోతన భాగవతం ఆపాల గోపాలానికి అవసరం అని మనం తరించే మార్గాన్ని చూపించే చక్కటి దిక్సూచి అని తెలిపారు. భక్త ప్రహ్లాద చరిత్ర గురించి వివరిస్తూ మానవునికి దేభవసాన పర్యంతం నారాయణ చరనారవింద సేవనమే కర్తవ్యంగా భావించాలని తెలిపారు. పోతన జయంతి ప్రాశస్యాన్ని శ్రీ గందె శ్రీనివాస్, ఆచార్య చందా కారంతయ్య ఆనాటి ప్రధానోపాధ్యాయులు శ్రీ వైకె శాస్త్రి సంయుక్తంగా ప్రారంభించారు. ఆనాటి నుండి దాదాపు ప్రతి సంవత్సరం కెండువేల విధ్యార్థులచేత బాగవత పధ్యాలు చదివించి విధ్యార్థుల్లో భక్తి భావాన్ని నింపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశవాల ప్రిన్సిపాల్ డా. ఎస్.సంజీవరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.భుజెందర్ రెడ్డి, కళాశాల అధ్యక్షులు నాగమణి నర్సింహారావు, కార్యదర్శి చందా దా.విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, కోశాదికారి చకిల మదన్మోహన్ రావు, పాలక వర్గ సభ్యులు గొల్లపూడి మురళీమోహన్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల భవిష్యత్తుకై చొరవ చూపిన తూర్పు ఎమ్మెల్యే

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

గ్రేటర్ వరంగల్ 27వ డివిజన్‌లోని అనంత లక్ష్మీ ఆయుర్వేద కళశాలలో నేషనల్ కమీషనర్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ ఇటీవల ఈ సంవత్సరం అడ్మిషన్లు రద్దు చేసినట్లు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు ఆందోళన చెందారు. ఈ విషయాన్ని అనంత లక్ష్మి ఆయుర్వేదిక్ కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ డాక్టర్ సాంబమూర్తి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దృష్టికి సమస్యను తీసుకు వెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం చర్యలు చేపట్టి తిరిగి అడ్మిషన్లు తీసుకునే విధంగా చర్యలు చేపట్టి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం అనంత లక్ష్మి ఆయుర్వేద కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్, బొమ్మగాని కుమార్ స్వామి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కళాశాల అభివృద్ధి పీజీ సీట్ల కోసం కృషి చేయాల్సిందిగా ఎమ్మెల్యేను కోరడం జరిగింది. ముఖ్యంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే చొరవ తీసుకొని సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి హరీష్ రావుకు, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## రేణుక ఎల్లమ్మ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు

### -వరంగల్ తూర్పు ఎమ్మెల్యేకు ఆహ్వానం

*పోచమ్మమైదాన్, నవంబర్ 27, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం 26వ డివిజన్ గిర్మాజిపేట్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ట్రస్ట్ 9వ వార్షికోత్సవ వేడుకలు డిసెంబర్ 2 నుంచి 6వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయని, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి నవశక్తి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు ముఖ్యఅథిగా హాజరుకావాలని తూర్పు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ 26వ డివిజన్ కార్పోరేటర్ బాలిన సురేష్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆహ్వానించడం జరిగింది.





## అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించాలి

### ..అఖిల పక్ష సమాబేశంలో తీర్మానం

*మామునూర్ ప్రభాతవార్త నవంబర్ 27:*

గ్రామాల్లో ఏల్లతరబడి ముసుగులో ఉన్న అండేద్కర్ విగ్రహాలను వెంటనే ఆవిష్కరించాలని ఖిలావరంగల్ మండల ఆర్టీవో జంక్షన్‌లో ఆదివారం సాహిత్య విజ్ఞాన ప్రతిభ ఆద్వర్యంలో నిర్వహించిన అఖలపక్ష రౌండ్ టేబుల్



సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ఉధ్యమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముసుగులో ఉన్న అండేడ్కర్ విగ్రలహాలను ఆవిష్కరించి కీర్తిని పెంచాలని, ఆర్టీఏ జంక్షన్‌లో అండేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ అండేడ్కర్ భవనం, గ్రంధాలయం, ఏర్పాటు చేయాలని ఉన్నత సంబందిత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యమ్రంలో స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్లయ్య, అంబేడ్కర్ సంఘం నాయకులు కృష్ణ, మహాత్మ, జ్యోతీరావు ఫూలే ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, కుమార స్వామి, సిపిఎం సాగర్, ప్రసాద్, భాషమియా, వెంకట్, ప్రభాకర్, రవిందర్,డానీయేల్, ప్రకాశ్, ఎల్లయ్య, వీరస్వామి, మరీష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫూలే అంబేడ్కర్ సిద్ధాంతాల పద్దతిలో వర్ధంతి సభ

*మామునూర్ ప్రభాతవార్త నవంబర్ 27:*

ఖాలావరంగల్ మండలం పెప్షన్ పూర్ లో అంబేడ్కర్ ఫూలే సిద్ధాంతాల పద్దతిలో శ్రీపాద అభిశేక్ వర్ధంతి సభ నిర్వహించారు. అంబేడ్కర్ ఐడియాలజి ఉన్న శ్రీపాద అభశేక్ గత సంవత్సరం ప్రమాదావ శాత్తు మరణించారు. వారి కుమారుడి జ్ఞాపకంగా వర్ధంతి న్యూ లైఫ్ సొసైటీ బాల బాలికల అనాధ ఆశ్రమంలో 30 మందికి స్వెటర్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేడెల ప్రసాద్, ముదుపాక ఎల్లయ్య, వల్లందాసన ఎల్లయ్య, గద్దల కుమారస్వామి, కలా వెంకట్, తోట శ్రీను, కలకోట్ల బాస్కర్, కాంపెల్లి శ్యాం ప్రసాద్, ఎర్ర విజయ్, చింత ప్రసాద్, శాగి వెంకటేశ్వర్ రావు, దొంతి వెంకట్ రెడ్డి, ఆర్టిస్ చందర్, గనిపాక విజయ్, కర్గకంటి అర్చన, సామాజిక విప్లవకారులు, ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీటీసీ వంగ రవి

*భీమదేవరపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త*

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు టీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ వంగ రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు ఇటీవల కాలు శస్త్ర చికిత్స జరిగి అనారోగ్యంగా ఉన్నందున జడ్పీటీసీతోపాటు భీమదేవరపల్లి మండల టీఆర్ఎస్ నాయకులైన మాజీ ఎంపీపీ సంఘ సంపత్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు నవాబ్ పాషా మాజీ సర్పంచ్ తిరుపతి కొత్తకొండ దేవస్థానం డైరెక్టర్ ఎల్తూరి ప్రభాకర్ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ధార్నా శ్రీనివాస్, తదితర టీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.




## అపూర్వం... ఆత్మీయం..

బచ్చన్నపేట, నవంబరు27 ప్రభాతవార్త : మండలంలోని లిమ్రా గార్డెన్‌లో పోచన్నపేట జడ్పీపాఠశాల 2007-08తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు.



ఆదివారంజరిగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 15ఏళ్ల తదుపరి అందరు ఒకేవేదికపై కలిసి ఆత్మీయత చాటుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పిలిపించుకుని పాదాభి వందనం చేసి చిన్ననాటి గుర్తులను జ్ఞాపకం చేసు కున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఇకపై ఎవరికి ఆపద వచ్చినా ఒకరినొకరు కొంతమేర సహాయ పడాలని, తోచినంత తోడ్పాటును అందించుకోవాలని అనుకున్నారు. అందరు ఒకే వేదికపై కలిసి చిన్ననాటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలతో కలిసి సామూహికంగా కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు మూర్తి, లక్ష్మారెడ్డి, బాల కుమార్, రవీందర్, ఐలయ్య, కిషన్, శ్రీనివాస్, అశోక్, సబిత, కవిత, సరస్వతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసులో పొదుపు పథకాలపై అవగాహన

జనగామ టౌన్, నవంబరు27 ప్రభాతవార్త : పోస్టాఫీసులో లభించే వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనగామ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పశ్చిమ సబ్ డివిజన్ అధికారి మూల రమాదేవి కోరారు. జనగామ పట్టణంలోని సంతోషిమాత గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మూల రమాదేవి హాజరై మాట్లాడుతూ పోస్టాఫీసులో వివిధరకాల సేవింగ్ బానయంక్ అకౌంట్లు, రికరింగ్ డిపాజిట్‌లు, టైమ్ డిపాజిట్లు, సుకన్య సమృద్ధి యోజన, మంత్లీ ఇన్‌కం స్కీం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, కిసాన్ వికాస పత్రం, సీనియర్ సిటిజన్‌సేవింగ్‌స్కీం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స, గ్రామీణ తపాల జీవితబీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా




యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్‌పెన్షన్ యోజన తదితర పథకాలపట్ల పూర్తి అవగాహన కలిగేలా వాటి గురించి వివరించారు. అలాగే పోస్టల్‌సేవలు, ఇండియన్‌పోస్టల్ పేమేంట్స్ బ్యాంక్‌సేవల గురించి కూడా పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనగామ హెడ్‌పోస్టాఫీస్, బచ్చన్నపేట, మద్దూరు, జనగామబజార్, చేర్యాల, ముస్త్యాల, మర్రిముచ్చాల, పెంబర్తి సబ్‌పోస్ట్‌మాస్టర్లు, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, జనగామ మెంబర్ ఓవర్‌సీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థికసహాయం

పాలకుర్తి, నవంబరు27 ప్రభాతవార్త : మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన పసులాది శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబానికి మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆరువేల రూపాయలు ఆర్థికసహాయం ఆదివారం అందచేశారు. అదేవిధంగా మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల రామస్వామి మరణించడంతో చుక్కారామయ్య ఫౌండేషన్ ద్వారా 50కిలోల బియ్యం అందించారు. ముత్తారం గ్రామంలో భిక్షపతి మరణించడంతో తోటి మిత్రులు కుటుంబానికి చేయూత ఇచ్చి 20వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయిని మల్లారెడ్డి, కొంరయ్య, రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచని గోపాల్‌స్వామి తండా..
## - పట్టించుకోని పాలకులు... అధికారులు..

రఘునాథపల్లి, నవంబరు27 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామపంచాయతీ పరిధిలో గోపాలస్వామి తండాలోని గిరిజనులు అభివృద్ధికి నోచుకోక ఆమడదూరంలో ఉన్న పాలకులు పట్టించుకోవడం లేదని జనగామ జిల్లా సేవాలాల్ సేన జిల్లా కమిటీ సందర్శించి తండాలో ఉన్న సమస్యలను పరిశీలించి తండా వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు తమ తండాసమస్యలను తెలియచేశారు. ప్రధానంగా సర్పంచ్ తండా అభివృద్ధి విషయంలో తండాలోనెలకొన్న సమస్యలపై పలుమార్లు చెప్పుకున్నా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమకు కనీస మౌలిక వసతులు లేని పరిస్థితిలో ఉన్నా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అదేవిధంగా జాతీయ రహదారి నుంచి కోతులకుంట చెరువుకట్ట మీదుగా గోపాల్‌స్వామి తండాకు వచ్చే మట్టిరోడ్డు సుమారులు నాలుగు కిలోమీటర్ల దూరం మట్టిరోడ్డు ద్వారానే వ్యవసాయ పనులకు, నిత్యావసరాలకు, విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లాలని,రోడ్డుకు ఇరువైపులా కంచెట్లుపెరిగి మరమ్మతులేనికారణంగా గుంతలు ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నామన్నారు. వర్షాకాలంలో బురదమయం, గుంతలతో ద్విచక్రవాహనాలు రాలేక కనీసం కాలినడకన కూడా వెళ్లలేని దుర్భర స్థితి ఏర్పడుతుందని ఆవేదనవ్యక్తంచేశారు. అనారోగ్యం సమస్యలు తలెత్తితే తండాకు 108అంబులెన్స్ వాహనం రాలేని పరిస్థితిలో ఉందన్నారు. తండాకు స్కూల్ బస్సులు కనీసం ప్రైవేటు వాహనాలు కూడా రాకపోవడంతో వాహనాలకోసం బస్సుకోసం విద్యార్థులందరు గోవర్ధనగిరి స్టేజీ వరకు నడుచుకుంటు వెళ్లుతూ ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తండాలో నీటి నిల్వతో ఈగలు, దోమలతో అనేక రోగాల పాలవుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా తండా సమస్యలపై సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి చొరవ తీసుకుని మౌళిక వసతులు కల్పించి వెంటనే తండాలకు బీటిరోడ్డు మంజూరుచేసి నిర్మాణం చేపట్టాలని సేవాలాల్‌సేన జిల్లా కమిటీ తరుపున డిమాండ్‌చేశారు. సమావేశంలో సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోతు మహేందర్‌నాయక్, భూక్యరాజునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర రంగయ్యనాయక్, సృజన్‌నాయక్, బానోతు శ్రీనివాస్‌నాయక్, బానోతు విజయ్‌కుమార్, ధరావత్‌రవి, భూక్య మురళి, బానోతు ప్రశాంత్, జాటుతోనరసింహ, రామన్న పాల్గొన్నారు. ఒటు పాండు, పిట్టల కుమార్, శాడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమశాఖ విలీనం రద్దుచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు27 ప్రభాతవార్త : వికలాంగుల సంక్షేమ వాఖ విలీనం వెంటనే రద్దుచేయాలని ఎన్పీఆర్‌డీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పోచమ్మ గుడి ప్రాంగణం వద్ద అలాగే తాటికొండ గ్రామంలో శివాలయం ప్రాంగణం వద్ద ఆయా గ్రామాల సంఘం మండల నాయకులు గండిరాజు, పులిగిల్ల రాజయ్యల అధ్యక్షతన సంఘం గ్రామ కమిటీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాలకు ఎన్పిఆర్‌డీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1983సంత్సరంలో ఆనాటి సీఎం ఎన్‌టీఆర్ వికలాంగుల సంక్షేమం ఆలోచించి వికలాంగులకు ప్రత్యేక శాఖ ఉండాలని ఏర్పాటు జరిగిందన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వంపై ఉద్యోగుల భారం ఎక్కువ అవుతుందని శాఖల విలీనంతో వికలాంగుల సంక్షేమశాఖలో విలీనం చేసి వికలాంగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి వికాంగుల సంక్షేమశాఖ విలీనం రద్దుచేయాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు పతనం తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా తెలంగాణ గడ్డపై ఎన్పీఆర్‌డీ అఖిలభారత 3వ వహాసభలు డిసెంబరు 26, 27, 28తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని వికలాంగులు సభకు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, కార్యదర్శి ఆకారపు కుమార్, సహాయ కార్యదర్శి రడపాక యాదగిరి, మండల నాయకులు కామల శ్రీనివాస్, కొత్తపల్లి గ్రామ నాయకులు గండిరాజు, గోవిందురాజు, ధారా అరుణ, తాటికొండ గ్రామ నాయకులు ప్రతాపగిరి రవికుమార్, గాదె రాములు, అనంతపురం బుచ్చయ్య, రడపాక యశోద, పాల్గొన్నారు.



## అమరుల త్యాగంవల్ల కేసీఆర్ కుటుంబానికి లబ్ది చేకూరింది

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు27 ప్రభాతవార్త : ఎంతోమంది అమరుల ప్రాణత్యాగం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని, దాని ఫలితం కేసీఆర్ కుటుంబానికి లబ్ధి చేకూరిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్రనాయకులు బొజ్జపల్లిసుభాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి దశమంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మాయ మాటలతో మాయచేస్తున్న సీఎం కేసీఆర్ నియంత పాలనకుచరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కేసీఆర్‌కు దళితబంధు, గిరిజన బంధు, నిరుద్యోగ భృతి గుర్తుకు వస్తాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి పాపారావు, రాష్ట్ర నాయకులు కేవీఎల్ఎన్.రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, జిల్లా కార్యదర్శులు శివరాజ్‌యాదవ్, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రఘునాథపల్లి, నవంబరు27 ప్రభాతవార్త : మండలంలోని ఖిలాషాపురం జడ్పీ హైస్కూల్‌లో నాలుగు దశాబ్దాల అనంతరం పదవ తరగతి విద్యనభ్యసించిన 1982-83బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్దులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులైన చాడ వెంకట రామ్‌రెడ్డి, ఎర్ర హనుమంతరావు, దామోదర్‌రెడ్డి పరమాత్మ, రాజేంద్ర పసాద్, శ్రీనివాసరావు, మిర్యాల రమేష్‌లను వారు ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆనాటి గత స్మృతులను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం వారి మనో భావాలను ఒకరినొకరు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన బాల్నె రమేష్, మంగు భాస్కర్, ఆకుల సత్య నారాయణ, శ్రీభాష్యంమధుమోహన్, రాజశ్రీ, నాగరాణి, పాల్గొన్నారు.



## ఒకేచోట మూడుతరాల కుటుంబ సభ్యులు

బచ్చన్నపేట, నవంబరు27 ప్రభాతవార్త : బంధాలు, బంధుత్వాలు పలుచగా అవుతున్న ప్రస్తుత పరిస్థితులలో జనగామ పట్టణానికి చెందిన బుస్సా సిద్దయ్య-వెంకటమ్మ కుటుంబ సభ్యులు ఆదివారం బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామంలో అత్యంత ఆనందోత్సాహాల నడుమ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మూడు తరాల కుటుంబీకులు కలుసుకుని ఆత్మీయ అనుభూతి పొందారు. వారికి ఆరుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారి సంతానం 188మంది కలుసుకుని ఆడి పాడి ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో బుస్సా నాగమల్లయ్య, అల్లాడి మోహన్‌రావు, జిల్లా మల్లేశం, దాసబాబురావు, బుస్సా సిద్దేశ్వర్, కంచర్ల సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





## నాయకపోడ్ మహాముత్తారం గ్రామ కమిటీ ఎన్నిక

### -మహాముత్తారం అధ్యక్షునిగా చేద రాజబాబు

మహాముత్తారం, నవంబర్ 27, ప్రభాతవార్త

ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం మహాముత్తారం గ్రామ కమిటీ ఎన్నికను మహాముత్తారం మండలకేంద్రంలో గ్రామ కమిటీ ఎన్నికను జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, సబ్ డివిజన్ అధ్యక్షుడు గాదె రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మహాముత్తారం గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షునిగా గందె లక్ష్మయ్య, గ్రామ అధ్యక్షునిగా చేద రాజబాబు, ఉపాధ్యక్షునిగా బచ్చల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగిడి మహేష్, సంయుక్త కార్యదర్శిగా మాంత లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శిగా తైనేని రాములు, కోశాధికారిగా తైనేని రమేష్, కార్యవర్గ సభ్యులుగా బైరవేని లక్ష్మయ్య, గుర్రం ఎర్రయ్య, ఇనుముల ఎర్రమల్లు, ఇనుముల లస్మయ్య, తోట దేవరాజు, గందె మధునయ్య, కొత్త లక్ష్మయ్య, ఇనుముల చిన్న లస్మయ్య, తోట దేవరాజు, గందె మధునయ్య, కొత్త లక్ష్మయ్య, ఇనుముల చిన్న లస్మయ్య తదితరులను నియమించినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండల పోచయ్య, రాంనేని వెంకట్రాజం, ఏరినేని దేవరాజు, గాదె శ్రీనివాస్, ఒళ్లల్లా సారయ్య, మహిళలు, కులసంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన చిట్యాల సర్పంచ్

చిట్యాల, నవంబర్ 27, ప్రభాతవార్త

చిట్యాల సర్పంచ్ ఆకుల రవీందర్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. తొలిసారిగా ఎమ్మెల్యేని కలిసిన రవిందర్ బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట నాయకులు కట్కూరి నరేందర్, బుర్ర శ్రీధర్, సురేష్, తదితరులు ఉన్నారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను పరమర్శించిన కీర్తిరెడ్డి

చిట్యాల, నవంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన శాఖమూరి వెంకయ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, జిల్లా మండల నాయకులు రాజేందర్, రవీందర్, మైదం శ్రీకాంత్, నాగ వంశీ రమేష్, మొగిలి మృతురాలి కుమారులు బంధువులు ఉన్నారు.

## సూపర్‌వ్వైజర్‌గా ఎన్నికైన వసంత.

చిట్యాల, నవంబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ గ్రేడ్ 2 సూపర్‌వ్వైజర్‌గా ఎన్నికయ్యారు. గత ఏడాది నిర్వహించిన సూపర్వైజర్‌గా పదోన్నతి సాధించడం హర్షదాయకమని ఎంపిపి దావ వినోద వీరారెడ్డి జెడ్పిటిసి గొర్రె సాగర్, సిడిపిఓ అవంతి సూపర్‌వైజర్ జయప్రద సూపర్వైజర్ సర్పంచ్ సిద్దంకి భాస్కర్, ఎంపిటిసిలు స్థానిక ప్రజాప్రతినిధులు వర్షం వ్యక్తం చేశారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### -మూగ్గురి పై కేసు నమోదు

చిట్యాల, నవంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. రేగొండ మండలం రాయపర్తికి చెందిన నీటూరి లింగారావు, అంకం రాజే ందర్, గొర్ల వేడుకు చెందిన భూక్య శ్రీనివాస్‌లు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా జడల్‌పేట మూలమలుపు వద్ద పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

## వల్లెంకుంటలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

మల్హర్‌రావు, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట గ్రామాంలో సామాజిక తనిఖీ బృందం 13వ విడత సామాజిక తనిఖీలను ఆదివారం నిర్వహించారు. 2020 డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 2022 మార్చి వరకు జరిగిన ఉపాధి పనులపై వల్లెంకుంటలో జరిగిన ఉపాధి పనుల్లో ఎలాంటి అక్రమాలు అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక బృందం బిఆర్‌పి ఛాట్ల అనిల్ కుమార్, సీనియర్ విఆర్పీ మదూఖర్, విఎన్‌ఏలు అక్కెనవేని గౌతమి, మాంద్రాపు రాణి సర్పంచ్ శనిగరం రమేష్, ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, పంచాయితీ కార్యదర్శి నరేష్ వార్డు సభ్యులు వార్డులు పాల్గొన్నారు.

## బహుజన వాలంటరీ ఫోర్స్ నూతన కమిటీ ఎన్నిక

కాటారం, ప్రభాతవార్త

బహుజన వాలంటరీ ఫోర్స్ నూతన కమిటీ నియామకలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని మంథని అసెంబ్లీ కాటారం మండలంలోని బి.ఎస్.పి కాటారం మండలం కన్వీనర్ బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో బహుజన వాలంటీరి ఫోర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసినా బి.వి.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ రాకేష్, కో కన్వీనర్ బాబు నాయక్ మరియు అతిథులు మంథని నియోజకవర్గం ఇంచార్జ్ కందుగుల రాజన్న బీఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్, జయశంకర్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్‌లు కాటారం మండల బి.వి.ఎఫ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బి.వి.ఎఫ్ కన్వీనర్‌గా పొట్ట లక్ష్మణ్ కో కన్వీనర్‌గా మరపాక కళ్యాణ్ గారేపల్లి, గ్రామ కన్వీనర్‌గా ఎం నవీన్, బిసిడి కో కనీ వ్వనర్‌గా జి లక్ష్మణ్, ఎస్‌టి కాటారం గ్రామ కన్వీనర్‌గా బొడ్డు రాకేష్ కో కన్వీర్‌గా బొడ్డు విష్ణును నియమించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోపాలరావు

జూలూరుపాడు, నవంబర్ 27 - ప్రభాతవార్త:



తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జూలూరుపాడుకు చెందిన ఏదులాపురం గోపాలరావు ఎన్నికయ్యారు. సూర్యాపేటలో జరిగిన సంఘం రెండవ రాష్ట్ర మహాసభ ప్రతినిధులు నూతన కార్యవర్గాన్ని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్‌ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, కమిటీ సభ్యులుగా కూరాకుల నరసింహారావును ఎన్నుకున్నట్లు గోపాలరావు తెలిపారు. కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన లక్ష బైక్‌లు హామీని అమలు చేఉయాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న క్లైంలను వెంటనే విడుదల చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో సంక్షేమ పథకాలు మెరుగుపర్చాలని, ప్రమాదశాత్తు మరణిస్తే రూ.10 లక్షలకు, సాధారణ మరణానికి రూ.5 లక్షలు పెంచాలని, మ్యారేజ్ , కాన్పులకు రూ.లక్ష వరకు పెంచాలని, హాస్పటలైజేషన్‌కు రోజుకు రూ.వెయ్యి ఇవ్వాలన్నారు.

## మైనార్టీ ఉపకార వేతనాలను రద్దు చేయడాన్ని ఖండిస్తున్నాం

కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:



కేంద్ర మైనార్టీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2006 నుంచి అమలవుతున్న ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలను 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా ఆదివారం ఒక ప్రకకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రధాన మంత్రి నూతన 15 సూత్రాల పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా పేద మైనార్టీ విద్యార్థులకు ప్రతీ ఏటా 1 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులను స్వీకరించి విద్యార్థుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కూడా లక్షలాది మంది విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు పొందేందుకు విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్నారన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రసాదం పంపిణీ చేసిన ఆర్‌టీఏ సతీష్

పాల్వంచ, నవంబర్ 27 - ప్రభాతవార్త:

పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో ఆర్‌టీఏ ఏజెంట్ అక్కినేని సతీస్ ఆధ్వర్యంలో ఆదివారం సాములకు, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు., పంపిణీ కార్యక్రమాన్ని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. దేవాలయం పూజారి బృందావనం నరసింహామూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సతీస్‌కు మెమోంటో అందించారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పద్మశాలీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ

భూపాలపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాష్ట్ర అద్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ అధికారిగా పిట్ట ఉమాదేవి వ్యవహరించారు. జిల్లా అద్యక్షులుగా కోలిపాక శ్రీనివాస్, అసోసియేట్ అద్యక్షులుగా రుద్ర విజయప్రసాద్, పాసికంటి రవికిరణ్, ఉపాద్యక్షులుగా బిట్ల రవితేజ, తాటిపాముల రాజేందర్, చిందం దయాకర్, సిజే సువర్ణ, ప్రధాన కార్యదర్శిగా బత్తుల హరినాధ్, సహాయ కార్యదర్శులుగా దాసి విశ్వనాధం, పేరాల రవి, తన్నిరు ప్రకాష్, శకుంతలదేవి, కోశాధికారి వంగ కుమారస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కొలిపాక ప్రసాద్, తుల అనిల్, దుంప రాజు, బేతి వెంకటేశ్వర్లు, నామని రాణాప్రతాప్, డి అరుణ్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా బత్తుల శ్రీనాద్, ఈసీ మెంబర్‌లుగా తాళ్ల భవనారుణి, అంకం సురేష్, ఆడేపు సంతోష్‌కుమార్, సిహెచ్ ప్రవీణ్‌కుమార్, బడుగు వెంకటేశం, కే స్వర్ణలత పాల్గొన్నారు.

## చెంచులకు దుప్పట్లు పంపిణీ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త



ఆత్మీయత సేవా సోసైటి ఆద్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న 40 చెంచుల కుటుంబాలకు దుప్పట్లు, స్వేట్టర్స్, బిస్కట్స్ పంపిణీ చే శారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమల వెంకన్న, ఉప సర్పంచ్ రాము, భద్రయ్య, ఆత్మీయత సేవా సోసైటి సభ్యులు బయ్యాన మహేందర్, ఫైండ్ల తిరుపతి, మాటూరి క్రాంతికుమార్, బండి శ్రీనివాస్, పాదం కుమారస్వామి, పఠాన్ షాకిర్ పాల్గోనటం జరిగింది.

## అయ్యప్ప దేవాలయంలో పూజలు చేసిన గండ్ర

భూపాలపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప మాలాధారణ వేసుకున్న వారితో కొద్ది సేపు మాట్లాడారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆకుల మహేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, మహేందర్, రజనీకాంత్, తోట రంజిత్, సంతోష్, విజయ్ తదితరులు పాల్గోన్నారు.



# బీటీపీఎస్ కోల్ లారీల వేగం నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్27:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుంచి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)కు కోల్ ట్రాన్స్ పోర్టు చేసే లారీల వేగం నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నేనుసైతం సోషల్ రెస్పాన్స్ బిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు భూక్యా తారాప్రసాద్ ఆదివారం బీటీపీఎస్ ఛీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్నను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి రోజు కోల్ ట్రాన్స్‌పోర్టు చేసే లారీలకు స్పీడ్ మీటర్ పెట్టి 25 కిలోమీటర్ల వేగానికి పరిమితం చేయాలని, ప్రతి రోజు మూడు షిఫ్టుల్లో బ్రీత్ అనలైజర్‌తో టెస్టింగ్ నిర్వహించాలని, మద్యం సేవించి



నడుపుతున్న లారీలను సీజ్ చేయాలని, డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం సీఈకి అందజేసినట్లు ఆయన తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన ఛీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్న తక్షణమే బ్రీత్ అనలైజర్ టెస్టులు చేయించి మద్యం సేవించి లారీలు నడుపుతున్న డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. లారీలు సీజ్ చేయడంతోపాటు ప్రతి రోజు క్రమం తప్పకుండా బ్రీత్‌అనలైజర్ టెస్టులు నిర్వహించాలని సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు. తక్షణమే స్పందించి కార్యరూపంలోకి దిగి సమస్య పరిష్కారం చూపినందుకు సీఈకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సారపాక యువజన కమిటీ ఎన్నిక

సారపాక ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశానుసారం ఆదివారం సారపాక టౌన్‌లో గల ఒడియా క్యాంప్, విజయనగరం ఎస్సీ కాలనీ, విజయనగరం, తండా, పాత సారపాకలో యువజన కమిటీలు బీఆర్‌ఎస్ పార్టీ సారపాక టౌన్ యువజన విభాగం అధ్యక్షుడు సోము లక్ష్మీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల యూత్ ఇంచార్జ్ హార్షనాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్‌ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ పాల్గొని యువతకు పలు సూచనలు సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీలకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పినపిక నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావు, మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, జనరల్ సెక్రెటరి ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జయచంద్ర, ఖాదర్, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలశ్రీహరి, జనరల్ సెక్రెటరీ తిరుపతి, ఏసుబు, సారపాక టౌన్ యూత్ జనరల్ సెక్రెటరీ భూక్య చిరంజీవి, ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ శ్రీను, అరుణ్ ప్రసాద్, కౌలూరి వీరయ్య, పంగి సురేష్, మిల్లర్ సురేష్, ఈశ్వర్, మూడ్ మణి, భూక్య కృష్ణ, దారా నరసింహారావు, రంజిత్, దాసు, కార్తీక్, ఆయా కాలనీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నం నాగరాజు లేని లోటు పార్టీకి తీరనిది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చెన్నం నాగరాజు సంస్మరణ సభ దుమ్ముగూడెం చిన్నబండిరేవు గ్రామంలో ఆదివారం జరిగింది. ఇటీవల బూర్గంపహాడ్ మండలంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో చెన్నం నాగరాజు మృతిచెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. నాగరాజు సంస్మరణ సభ సందర్భంగా బిఎస్పీ జిల్లా ఈసీ మెంబర్ కేసుపాక కృష్ణ, జిల్లా కార్యదర్శి విస్సంపల్లి నర్సింహారావు, తడికల శివకుమార్, ములుగు అసెంబ్లీ ఇంచార్జ్ వేంపల్లి వీరస్వాములు చిన్నబండిరేవు గ్రామంలో నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .. భద్రాచలం డివిజన్‌లో బహుజన సమాజ్



పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నాయకులు నాగరాజు అని కొనియాడారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని, ప్రతి కార్యకర్త నాగరాజు ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచటం పట్టణ అధ్యక్షులు గడ్డంసుధాకర్, చర్ల మండల కార్యదర్శి కూరపాటి వీర్రాజు, కంచెర్ల సింహాద్రి, సరియం భీం, కనుకు సాగర్, కొప్పుల నారాయణ, ధనగంవంశీ, మిర్యాల వెంకటేష్, శివాజీ, కొప్పుల రాంబాబు, గణేష్, ఎమ్మార్పీఎస్, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో చిరుత కుమారస్వామి తల్లిదండ్రులు ఇటివల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా సుభాస్‌కాలనీ స్వయంకృషి మున్నూరు కాపు సంఘం నాయకలు ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. నాయకులు బాస్కారి సత్యనారాయణ, కొట్రంగి నాగార్జున, పసిక రాజశేఖర్, బాస్కారి



భరత్, రాగిల్ల రవీందర్ పాల్గోన్నారు.

# చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

**- అవగాహన సదస్సులో పట్టణ సిఐ సతీష్**

*మహబూబాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త:*

సమాజంలో కొంతమంది తాగుడుకు బానిస కావటం వలన చెడు మార్గాల వైపు ఆలోచనలు చేస్తున్నారని మానుకోట పట్టణ సిఐ సతీష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు ఆలోచన చేస్తున్నారంటే వారిలో తాగుడుకు బానిస అవటమే కారణమని, దీంతో చెడు మార్గంలో పయనించి వారి జీవితాలను నాశనం చేసుకొంటున్నారన్నారు. ఇలాంటి సమయంలో అనేక ప్రమాదాలతో పాటు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అదేవిధంగా యువత చదువుతో పాటు జీవితానికి సంబంధించిన మంచి మార్గంలో పయనించాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. యువత గంజాయి, గుట్కా, సిగరేట్, ఇతర చెడు వ్యసనాలకు పాల్పడకుండా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ, పట్టణ ఎస్ఐ గోపి, ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్ల సుధాకర్, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



# కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- రిజర్వేషన్లకు వ్యతిరేకి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం**

**- కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలా బాబు**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లకు బద్ద వ్యతిరేకి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమని దేశంలోనే బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై రోజురోజుకు హింస పెరుగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలా బాబు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పెరుమాళ్ల జగన్నాథం కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక రాజకీయ శిక్షణా తరగతులను జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్కైలాబాబు మాట్లాడుతూ కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయడమే కాకుండా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రతి కార్యకర్త అంబేద్కర్ స్ఫూర్తితో జాతి రక్షణ కొరకు సైనికులుగా పనిచేయాలని, అదేవిధంగా రాష్ట్రంలో 116 రకాల కుల వివక్ష రూపాలు నేటికి కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మనుధర్మాన్ని కూకటివేళ్లతో పెకిలించివేయాలని కోరారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని, కులమత రాహిత్యాలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయన్నారు. ప్రజల మధ్య అంతరాలు సృష్టించి, విభజించి పాలిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్, జిన్నా లచ్చయ్య, మందుల మహేందర్, మందుల యాకూబ్, నీడిగొండి చంటి, బిర్రు కిరణ్, అక్కి ప్రశాంత్, రాయకంటి సమ్మయ్య, మచ్చా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# అకాడమిక్ టాస్క్‌ఫోర్సు ఉత్తర్వులను నిలిపివేయాలి

**- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 27, ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పరిశీలన పేరుతో హడలెత్తిస్తున్న అకాడమిక్ టాస్క్‌ఫోర్సు ఉత్తర్వులను నిలిపివేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో కనీస సౌకర్యాలు లేకున్నా గ్రామాలలో పనిచేస్తున్న ఎస్జీటి ఉపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు కల్పించకుండా, తగినంత మంది ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థుల సామర్థ్యాలను ఎలా పెంపొందింపచేయాలో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ



# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:*

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జాతీయ నూతన విద్యా విధానం పేరుతో మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి విద్యార్థి లోకం ఏకం కావాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చెదల ప్రశాంత్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో వచ్చే నెల 7,8 తేదీలలో హైద్రాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఈ సభల ద్వారా చర్చించి భవిష్యత్తు ఉద్యమాల వైపు విద్యార్థిలోకం సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ ఉదయ్ మాట్లాడుతూ నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సంఘ జిల్లా 16వ మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంతోష్, శేఖర్, పాషా, లింగన్న, రాజేందర్, నవీన్, లత, మమత, శ్రీను, మహేష్, పాల్గొన్నారు.




# పూర్వవిద్యార్థుల సమ్మేళనం

*కురవి, నవంబర్ 27, ప్రభాతవార్త:*

మండలంలోని బలపాల గ్రామంలో 1988 నాటి పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులతో పాటు సర్పంచ్ ముళ్ల ప్రమీల రమేష్‌ను శాలువాతో సత్కరించారు. ఆనాటి 50 మంది పదవ తరగతి సభ్యులు సమ్మేళనంలో గత స్మృతులను నెమరు వేసుకుంటున్నారు. అదేవిధంగా బలపాలకు చెందిన పేద విద్యార్థులకు 10 వేల ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కె. భిక్షపతి, రామయ్య, దామోదర్ రెడ్డి, సాధిక్, నెల్లూరి నాగేశ్వరరావు, మొగలిచర్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పద్మ, సునిత, కరుణ, కృష్ణ లీలాదేవి, ఉమారాణి, పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



# మృతుడి కుటుంబానికి ఎంపిటిసి నాగమణి 50కేజీల బియ్యం అందజేత

*గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:*

ఇటీవల మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టి కార్యకర్త కొత్తపల్లి నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం సీతంపేట ఎంపిటిసి, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రేస్ నాయకురాలు



గుండెబోయిన నాగమణి పార్టి సీనియర్ నాయకులు సురపురెడ్డి వెంకటరెడ్డి, నాయకులతో కలిసి పుల్లూరు గ్రామంలోని నివాసంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యాన్ని అందించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని ఇంటిపెద్దదిక్కు దూర ం కావడం విచారకరమని, ధైర్యంగా ఉండాలని, కష్టకాలంలో సైతం చెదరకుండా పార్టిజెండాను మోస్తు పార్టినిబంధనలకు అనుగుణంగా పార్టిని అంటుపెట్టుకొని ఉంటు ప్రతిష్టతను కాపాడుతున్న ప్రతికార్యకర్తకు కాంగ్రేస్ పార్టి ఎల్లవేళల అన్నివిధాల అండగా నిలుస్తుందని, అధైర్యపడవద్దని మనోధైర్యం అందించారు. పరామర్శించి బియ్యం అందజేసినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టి నాయకులు సురపురెడ్డి వెంకటరెడ్డి, నవీన్, శ్రీను, రాజయ్య, పుల్లయ్య, తదితరులున్నారు.

# రైతుసంఘం జిల్లా మహాసభలకు తరలిన రైతులు

*గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తు తలపెట్టే భవిష్యత్ ఉద్యమాల కార్యాచరణలపై నల్గొండ పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన తెలంగాణ రైతు రాష్ట్రమహాసభలకు మండల పరిధిలోని నాయకులు, రైతులు తరలి బయలుదేరారు. ఆదివారం మహసభలకు ఏర్పాటు చేసిన బస్ తెలంగాణ రైతుసంఘం గౌరవ అద్యక్షులు కందునూరి శ్రీనివాస్ జెండాను ఊపి బయలుదేరుతున్న బస్సును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మండల పరిధి నుండి సంఘం నాయకులు, రైతులు సుమారు 50మంది ప్రతినిధులు మహసభలకు బయలుదేరారన్నారు. ప్రభుత్వాల రైతు, ప్రజావ్యతిరేక విధానాలపై రాష్ట్రమహసభలలో చర్చించనున్నట్లు, తీసుకోవాల్సిన నిర్ణయాలు, భవిష్యత్ కార్యచరణలపై తుదినిర్ణయాలు చేపడుతారన్నారు. మహసభలకు బయలుదేరినవారిలో మండల నాయకులు గడ్డిపాటి రాజారావు, మేధరమెట్ల గిరిప్రసాద్, ఇమ్మడి గోవిందు, ఉపసర్పంచ్‌లు కందునూరి ఉమామహేశ్వరావు, బొబ్బ ఉపేందర్‌రెడ్డి, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, శ్రీను, లక్ష్మయ్య, వెంకటరెడ్డి, బాల, నాగరాజు, అశోక్, లక్ష్మీ, బుజ్జి, తదితరులున్నారు.



## తెరాస మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

నెల్లికుదురు,నవంబర్ 27,ప్రభాతవార్త

తెరాస మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన వెన్నాకుల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు నియామకం చేసినట్లు తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు.ఆదివారం విలేకరలతో మాట్లాడుతూ. ..మండలంలో పార్టీని బలంగా ఉన్న నేపద్యంలో తెరాస పార్టీని మరింత బలంగా బలోఎతం చేసి,యావత్తు మండలం మొత్తాన్ని గులాభిమయం చేయడంకోసం మండల తెరాస కమిటీలో పార్టీకోసం ఉత్సహావంతులుగా పనిచేసె కొంత మందికి స్థానం కల్పించినట్లు,ఈ క్రమ ంలో పార్టీ కోసం ఆహార్నిషలు మండల కేంద్రంలో



ఉంటూ విశేష సేవలందిస్తున్న వెన్నాకుల శ్రీనివాస్(పెద్ద శ్రీనివాస్) ను నియామకం చేసినట్లు తెలిపారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని పార్టీ భలోపేతానికి కృషిచేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు,పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న

నెల్లికుదురు,నవంబర్ 27,ప్రభాతవార్త

దళిత,బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న అని కల్లుగీత కార్మీకసంఘం మండల అధ్యక్ష,ఉపాధ్యక్షులు యాలాద్రీ,సూధగాని ఉపేందర్,ప్రధాన కార్యదర్శి కురియావుల క్రిష్ణయ్య అన్నారు.ఆదివారం మండల



కేంద్రంలో సర్వాయిపాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించన సందర్భంగా కల్లుగీత కార్మీకులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండలంలోని నైనాల,శ్రీరామగిరి, నర్సింహుగూడెం,బ్రాహ్మణకొత్తపెల్లితోపాటు మండలంలోని పలుగ్రామాలకు చెందిన కల్లుగీత కార్మీకులు సన్మానించామన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నెల్లికుదురు ఉపసర్పంచ్ గుండ్లపెల్లి యాకన్న,గుండ్లపెల్లి వెంకన్న,లక్ష్మణ్, సుధాకర్, రమేష్,వెంకన్న,రాము, రామాంజమ్,వేణు, ఉపేందర్,రాములు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మీక హాక్కులను పోరాడి సాధించుకోవాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి

నెల్లికుదురు,నవంబర్ 27,ప్రభాతవార్త

కార్మీక హాక్కులను పోరాడి సాధించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సిఐటియు మండల కార్యదర్శి బాబుగౌడ్ అధ్యక్షతన సిఐటియు 3వ మండల మహాసభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....కేంద్రప్రభుత్వం కార్మీకులకు ఉన్న హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేస్తుందన్నారు.కార్మీకులకు వెజ్‌బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రతి కార్మీకునికి ఇన్సురెన్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిలక్,ఇసంపెల్లి సైదులు,మద్ది కృష్ణమూర్తి, సాయికుమార్, నరేష్,లక్పతి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయికరాటే పోటీలలో జనగామకు పథకాల పంట

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

హైదరాబాద్ బోడుప్పల్‌లోని బండి ఆంజనేయులు గార్డెన్స్‌లో జరిగిన బీఆర్.అంబేద్కర్ కప్‌జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు కరాటే, కుమిటే విభాగాలలో



అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ ఓరుగంటి సంతోష్‌కుమార్ తెలిపారు. అండర్ 14సంవత్సరాల కుమిటే విభాగంలో అక్షిత్ మణివర్ధన్, ప్రణయ్, స్వప్నిల్, బాలాధిత్య బంగా



రుపథకాలు గెలుపొందగా మణ్విత, రాజు, చంద్రహాస్, అభిషేక్, భవ్యశ్రీ, వైష్ణవి, స్రవంతి,మణికంఠ,మణి రణధీర్, మణి రుద్వికన, శ్రీధర్మశాస్త్ర రజత పథకాలు గెలుపొందారు. అండర్ 8సంవత్సరాల కటాస్ విభాగంలో నిక్షిత్ మణివర్ధన్, సాకేత్, విరాట్‌లు బంగారు పథకాలు గెలుపొందగా చాణక్య రజత పథకం గెలుపొందారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్, వివిఎస్‌కె అకాడమి జనగామ జిల్లా అధ్యక్షురాలు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, మాస్టర్లు వడ్డెపల్లి సురేష్, ప్రసాద్, శివకోటి, రచ్చశ్రీను, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేసిన జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం, నవంబరు27 ప్రభాతవార్త :

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికిచెందిన దేవర దుర్గాప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



సహకారంతో ఆదివారం తెరాస రాష్ట్ర యువనేత, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.2.75లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును దుర్గాప్రసాద్‌కు అందచేశారు. వారితోపాటుగా గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి, జీడికల్ దేవస్థాన డైరెక్టర్ కొత్తకొండ గోవర్ధన్, కాటం రాజశేఖర్, పాక్స్ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు గౌడ్, యువనాయకులు కొత్తకొండ గంగాధర్, గోపాలదాసు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ఇండ్ల స్థలాలున్నవారికి 5 లక్షలు ఇవ్వాలి

### - సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వీరయ్య

మరిపెడ, నవంబర్ 27, ప్రభాతవార్త:

ఇళ్ల ఖాళీ స్థలాలున్నవారికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఐ (ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కేసీఆర్ ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని కోరారు. దళిత బంధు పథకం మండలంలోని 1, 2 గ్రామాలకిచ్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో దుండి వీరయ్య, బానాల రాజయ్య, పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త



## అనంతుల మందిరంలో అయ్యప్ప పూజలు

దంతాలపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

గత కొన్ని రోజుల నుండి అయ్యప్ప స్వాములు మండలంలోని అనంతుల మందిరంలో భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం అయ్యప్ప స్వాములు స్వామివారికి ప్రత్యేకంగా నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. ఎంతో కఠినమైన నియమాలతో అయ్యప్పలు 41 రోజులు స్వామి మాల ధరించి భక్తి శ్రద్ధలతో నిత్యం పూజలు నిర్వహిస్తారు. ఈ పూజ వేడుకల్లో గురుస్వాములు అనంతుల వెంకన్న, సైదులు, యాకన్న, సురేష్, వీరన్న, రమేష్, భూపతి కాశయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ ఉద్యోగులు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు వహించాలి

### -డిపో మేనేజర్ జ్యోత్స్న

జనగామ టౌన్, నవంబరు27 ప్రభాతవార్త :

తెలంగాణ ఆర్‌టీసీ సంస్థ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండాలన్న ధృఢ సంకల్పంతో ఆర్‌టీసీ ఎండి వి.సజ్జన్నార్ ఆదేశాలతో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జనగామ జిల్లా ఆర్‌టీసీ



డిపోలో ఆదివారం డిపో మేనేజర్ జ్యోత్స్న ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకంరాజు ముఖ్య అతిథిగా హాజరై హెల్త్‌క్యాంపును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి సూచనలు పాటించాలో ఉద్యోగులకు సూచించారు. అనంతరం డిపో మేనేజర్ జ్యోత్స్న మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఉద్యోగి ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు వహించాలని, తప్పకుండా టెస్టులు చేసుకుని డాక్టర్లు చెప్పే సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఈ హెల్త్‌క్యాంపు కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ జి.రాఘవేంద్ర, ట్రాఫిక్ సూపర్‌వైజర్స్ సంతోష్‌కుమార్, బోయజ్‌కుమార్, మోకానికల్ సూపర్‌వైజర్ రవీందర్, డిపో సిబ్బంది కుర్ర సురేందర్, గిరిమల్లెరాజు, ఆడెపు కిషన్, బి.రాజ్యలక్ష్మి, జయరాజు, డిపోకార్మికులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం చేయాలి

జనగామ టౌన్, నవంబరు27 ప్రభాతవార్త :

వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం చేయాలని బీకెఎంయు జిల్లాప్రధాన కార్యదర్శి మంగళపల్లి జనార్దన్ డిమాండ్‌చేశారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నల్లపెద్ద మైసయ్య అధ్యక్షత వహించగా బీకెఎంయు జిల్లా కార్యదర్శి జనార్దన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధిహామీ పథకం అమలులో కనీస వసతులు కల్పించాలని, అర్హులైన వారికి ఇండ్లులేని వారికి ఇండ్లు మంజూరు చేయాలని, భూమిలేని వారికి మూడు ఎకరాల భూమి ఇవ్వాలని అలాగే 50సంవత్సరాలు పైబడిన కార్మికులకు నెలకు రూ.5వేలు పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్‌లో చైతన్యం చేసి జిల్లాకేంద్రంలో సదస్సు నిర్వహించి ప్రత్యామ్నాయ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.



## టిఎస్‌యుటిఎఫ్ నూతన కార్యవర్గం

**గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ రవీందర్, ఉపాధ్యాక్షులుగా పి.అనిల్‌కుమార్, ఎ.వనజ, కార్యదర్శులుగా డి.రమేష్, ఎం.రాజు, ఎస్.దేవేందర్, ఎస్.రమాదేవి, కోశాధికారిగా కె.నర్సయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం.యాకాంతం, స్వామినాథంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. కస్తూర్బా గురుకులాల్లో పని చేస్తున్న సిఆర్‌టిల సర్వీసులను రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ నూతన కార్యవర్గం

**గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం





నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ రవీందర్, ఉపాధ్యాక్షులుగా పి.అనిల్‌కుమార్, ఎ.వనజ, కార్యదర్శులుగా డి.రమేష్, ఎం.రాజు, ఎస్.దేవేందర్, ఎస్.రమాదేవి, కోశాధికారిగా కె.నర్సయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం. యాకాంతం, స్వామినాథంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. కస్తూర్బా గురుకులాల్లో పని చేస్తున్న సిఆర్‌టిల సర్వీసులను రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బిసిలకు 50 శాతం రిజర్వేషన్ పెంచాలి

### - బిఎస్పీ జిల్లా ఇంచార్జి యల్. విజయ్ కాంత్

**కురవి, నవంబర్ 27, ప్రభాతవార్త:**

బిసిలకు 50 శాతం రిజర్వేషన్ పెంచాలని బిఎస్పీ జిల్లా ఇంచార్జి యల్. విజయ్ కాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలు నందు డోర్నకల్ నియెజకవర్గ బిఎస్పీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికనకనుగుణంగా బిసిలకు రిజర్వేషన్ 27 నుండి 50 శాతముకు పెంచాలని అన్ని బిసి కులాల గణనను చేపట్టాలన్నారు. 1932 నుండి నేటి వరకు కుల గణన ఎందుకు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. రిజర్వేషన్లకు పెంచేవరకు రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలలో బిఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాలను చేపడతామన్నారు. ఇప్పటికైనా మేధావులు, బిసి నాయకులు తమ వెంట ఉండి బిసి రిజర్వేషన్‌కు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తేజావత్ అభినాయక్, ఉపాధ్యక్షులు నాగన్న, సెక్రటరీ ఉపేందర్, ఐనాల పర్శురాములు, రామనర్సయ్య, శ్రీరాం, మహేందర్, కురవి బిఎస్పీ మండలాధ్యక్షులు మేడి రాములు, రామకృష్ణ, కృష్ణమూర్తి, సూర్యాచారి, అజయ్‌చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## మహాసభలను జయప్రదం చేయండి

**మహబూబాబాద్ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:**

దేశంలో విద్యారంగ సమస్యలపై రాజీ లేని పోరాటాలు





నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో వచ్చే నెల 13 నుండి 16 వరకు హైద్రాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించబోయే మహాసభలను జయప్రదం చేయాలని గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్క విద్యార్థికి సమాన విద్య అందించాలని, శాస్త్రీయ విద్యావిధానం కొరకు అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, రాజేష్, విష్ణు, సుమన్, మున్నా, నవీన్, సందీప్, అరవింద్, నరేందర్, భాను, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెక్‌ముకి టాలెంట్ టెస్ట్‌లో ద్వితీయ స్థానంలో సీతంపేట విద్యార్థి

**గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:**

జిల్లాపరిధి తొర్రూరు పట్టణంలో జనవిజ్ఞాన వేధిక ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి చెక్‌ముకి టాలెంట్ టెస్ట్‌లో మండల పరిధి సీతంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వాసం సందీప్ ప్రతిబ కనబరిచి ద్వితీయసాన్థంలో నిలిచాడు. ఈనెల22న మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించడం జరిగిందని జనవిజ్ఞాన మండల అద్యక్షులు మాచర్ల సుందర్ కుమార్ తెలిపారు. మండల స్థాయి పోటీలో ప్రధమస్థానంలో నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లకు ఎంపిక చేయడం జరిగిందని సూచించారు.



జిల్లా స్థాయి టాలెంట టెస్ట్‌లో ప్రభుత్వ పాఠశాల నుండి మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడం గర్వంగా ఉందని సీతంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎం.లోకేష్ అన్నారు. జెవివి మం డల అద్యక్షులు మాచర్ల సుందర్ కుమార్, పాఠశాల ప్రధానో పాద్యా యులు లోకేష్, పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## యువత విధిగా ఓటుహక్కును నమోదు చేసుకోవాలి

**గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:**

వయోజనులకు ఎన్నికల కమీషన్ ఓటుహక్కు నమోదు చేసుకోవడానికి కల్పించిన సదావకాశాన్ని అర్హులైన యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని బహుజన సమాజ్‌పార్టి మండల అద్యక్షులు అజ్మీర వెంకన్న కోరారు. మండల పరిధి అంజనాపురం గ్రామంలో యువతకు అవగాహన కల్పించి 18సంవత్సరాలు నిండిన యువతతో నింపిన ఓటుహక్కు పత్రాన్ని స్థానిక పిఎల్ఓ అధికారికి అందజేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సుపరిపరిపాలన అందించే నాయకులను ఎన్నుకోవడానికి వజ్రాయుధమైన ఓటుహక్కును కల్పించారన్నారు. 2023 జనవరి1 నాటికి 18సంవత్సరాలు నిండిన వయోజనులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవచ్చుని ప్రభుత్వ ఎన్నికల కమీషన్ సూచిస్తుందన్నారు. అన్ని గ్రామాలలోని అర్హులైన వయోజనులు ఓటుహక్కును నమోదు చేసుకొని ఓటుహక్కును కలిగిఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బాణోత్ సంతోష్, అజయ్, చరణ్, చంటి, పాండు, తదితరులున్నారు.




## అంగన్‌వాడీ టీచర్స్ అండ్‌హెల్పర్స్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ భవన్‌లో రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో నల్ల భారతి, ముస్కు అరుణ ఆధ్వర్యంలో జనగామ ప్రాజెక్టు టీఆర్ఎస్‌కెవి అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన కమిటీని వేయడం జరిగింది.





కమిటీ అధ్యక్షురాలుగా సుంకోజు రజిత, ప్రధాన కార్యదర్శిగా గాడ్ల అనిత, కోశాధికారిగా బీరెల్లి పద్మ, ఉపాధ్యక్షురాలుగా గణపురం కవిత, గౌరవ సలహాదారులుగా ఎర్రవెల్లి సంతోషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జనగామ జిల్లా అధ్యక్షురాలు కోమల్ల ఎల్లమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రేణుక తెలిపారు. సమావేశంలో వేముల స్వర్ణలత, శ్రీవాణి, జి.స్వరూపరాణి, టి.స్వరూపరాణి, సిహెచ్.అనిత, సంతోష తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో ఇనుగుర్తి విద్యార్థుల ప్రతిభ

**కేసముద్రం, నవంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని ఇనుగుర్తి సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయ విద్యార్థులు జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో తమ ప్రతిభను ప్రదర్శించినట్లు ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు. జిల్లా కేంద్రంలో



నిర్వహించిన ఈ ప్రదర్శనలో తమ విద్యార్థులు గణితం విభాగంలో ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. తమ గురుకులం విద్యార్థిని ఇ.క్రీస్తుజ్యోతి గణితాన్ని బొమ్మలను ఉపయోగించి సులభ పద్ధతిలో సాధించడాన్ని గురించి వివరించిందని, అలాగే సైన్స్ విభాగంలో యం. హంసిక ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల ఏ విధంగా వ్యవహరించాలో తన ఎగ్జిబిట్ల ద్వారా వివరించిందని, వీరిద్దరు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు ఎంపికయ్యారని తెలిపారు. ఇందుకు హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్, సిబ్బంది సదరు విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు శ్రీలక్ష్మి, రాజేందర్, నాగమణి, జ్యోతి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘాల నాయకులకు సన్మానాలు

**కేసముద్రం, నవంబర్ 27, ప్రభాతవార్త**

ఉద్యోగ, ప్రజా సంఘాల్లో ఇటీవల నూతనంగా పదవులు పొందిన నాయకులను వారి అభిమానులు ఘనంగా సన్మానించారు. మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన పెద్దగోని రాము ఇటీవల మార్కెటింగ్‌శాఖ సెక్యూరిటీ గార్డ్స్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో ఆదివారం ఆ గ్రామానికి చెందిన గణపారపు రమేష్ ఆధ్వర్యంలో యువకులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మురళి, ఉప్పలయ్య, శ్రీరాములు, మల్లేష్, సందీప్‌లు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల గోపా డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన చిలువేరు సమ్మయ్యగౌడ్‌ను కూడా మండలంలోని అర్పనపల్లి గౌడ యువసేన అద్యక్షుడు, ఉపసర్పంచ్ గందసిరి రాజేష్, ఉప్పరపల్లి గౌడ్ నాయకుడు తండ ఉప్పలయ్యల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి మోడెం రాజు, చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీకాంత్, వేణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాలకు పక్కా భవనాలు

**ప్రజా వైద్యం మరింత భలోపేతం**
**-కొన్ని ప్రారంభానికి సిద్దంగా**
**మరికొన్ని చక చక నిర్మాణం**




**చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రజా వైద్యాన్ని భలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లక్ష్యం వైపు అడుగులు వేస్తుందని చెప్పవచ్చు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుండగా దానిని మరింత భలోపేతం చేయాలనే దృడ సంకల్పంతో పక్కా భవనాల మంజూరికి శ్రీకారం చుట్టింది.

**11 ఉపకేంద్రాలకు పక్కా భవనాల మంజూరి...**

కాగా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి 11 ఆరోగ్య ఉపకేంద్రాలకు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం పక్కా భవనాలు మంజూరి చేసింది. ఒక్కో భవనానికి కాను రూపాయలు 13లక్షలు కేటాయించారు. ఇందులో చెన్నారావుపేటలోని స్థానిక వార్డు సభ్యులు బండి ఉపేందర్ నిర్మించినటువంటి పల్లె దావకఖాన పక్కా భవనం నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్దంగా ఉంది. అలాగే కోనాపురం, జల్లి, ఉప్పరపల్లి, సూరిపల్లి గ్రామాల్లోని భవనాలు పూర్తికావస్తున్నాయి. అలాగే ఎల్లాయిగూడెం, ముగ్ధుంపురం పాపయ్యపేట, భవనాల నిర్మాణ పనులు కొనసాగుతుండగా అమీనాబాద్, తిమ్మరాయినిపహాడ్, గురిజాల గ్రామాల్లోని భవనాలు నిర్మాణ పనులు చేపట్టలేక పోయారు.

**మెరుగైన వైద్యసేవలు....**

కాగా క్షేత్రస్థాయిలో ఆరోగ్య ఉపకేంద్రాలను పల్లె దావఖానల పేరుతో పక్కా భవనాలు నిర్మాణం కావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో పల్లె దావఖానకు ప్రభుత్వం వైద్యుల నియామకం చేపట్టనుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామాల్లో సైతం వైద్యులను, సిబ్బంది నియమించడానికి చర్యలు చేపడుతుంది. ఇప్పటికే గ్రామాల్లో ప్రజలు పలు రకాల దీర్ఘకాలిక వ్యాదులతో బాదపడుతుండగా వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. రానున్న రోజుల్లో పల్లె దావకానాలకు తగిన ప్రాధాన్యత కల్పించి ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు అందించడమే లక్ష్యమని అధికారులు పేర్కొంటున్నారు. కాగా నిలిచిపోయిన మరిన్ని భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## ఓటరు నమోదు కేంద్రాన్ని పరీశీలన : అర్డీఓ రమేష్

**నెల్లికుదురు,నవంబర్ 27,ప్రభాతవార్త**

ఓటర్ దినోత్సవంను పురష్కరించుకుని తొర్రూరు ఆర్డీఓ రమేష్,స్థానిక తహశీల్దార్ యోగీశ్వర్‌రావుతో కలిసి మండలంలోని వావిలాల గ్రామంలోని 162వ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... 18సంవత్సరాల వయస్సు కలిగిన ఓటర్ల నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి శ్రీనివాస్,అర్ఐ యాకుబ్‌పాష,బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 27, ప్రభాతవార్త:**

ఈ నెల 30న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 8,10,12,14,16 సం॥ల బాలబాలికలకు జిల్లా స్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీల ఎంపికలు జరగనున్నట్లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. నాగమణి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 5,6 తేదీలలో గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, ఆ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు 2023 జనవరి 12,13,14 తేదీలలో బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొంటారన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఈ నెల 30న పూర్తి బయోడేటాతో హాజరు కావాలని కోరారు.

# రాజన్న రాజ్య స్థాపనే లక్ష్యం



**మండలంలో ముగిసిన పాదయాత్ర**

**నల్లబెల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త**

ప్రజల అండదండలతో అందరి ఆశీర్వాదంతో రాజన్న రాజ్యమే లక్ష్యంగా రాభోయే రోజుల్లో ముందుకు సాగుతానని వైఎస్ఆర్ సిపి తెలంగాణ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. మండలంలోని గత రెండు రోజులుగా కొనసాగిన ప్రజాప్రస్థానం పాదయాత్ర మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో ముగిసింది. కొండాయిల్‌పల్లి గ్రామానికి ఆదివారం చేరుకున్న షర్మిలకు మహిళా కూలీలు పువ్వులతో, బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారి జీవన స్థితి గతులను ఆమె అడిగి తెలుసుకున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తెగా మీ ఆశీర్వదాం కోసం వచ్చానని రాభోయే రోజుల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాలను కొనసాగించి మీ రుణం తీసుకుంటానని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని ప్రాజెక్టు పేరుతో జేబులు దండుకోవడమే జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ సంక్షేమ పథకాలను పక్కనపెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించారు. ఉదయాన్నే వార్త పత్రికను ఆమె క్షున్నంగా వీక్షించారు. మొత్తంగా మండలంలోని వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం యాత్ర ముగిసింది. వీరి వెంట వరంగల్ హన్మకొండ జిల్లాల ఇన్‌చార్జి నాడెం శాంతికుమార్, మండల అద్యక్షుడు ఓదెల రవి తదితరులు పాల్గొన్నారు.



## అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

**సొంత భవనాలు లేక ఇబ్బందులు**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**కన్నాయిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త :**

అద్దె భవనాలు, ఇరుకు గదులు, కొన్నిచోట్ల శీతల వ్యవస్థలో చేరుకున్నవైనం ఇటువంటి అసౌకర్యాల కన్నాయిగూడెం మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ కొనసాగుతుంది. సొంత భవనాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలకు మోక్షం లభించడం లేదు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతభవనాలు లేకపోవడంతో అరకొర సౌకర్యాల నడుమ కొనసాగుతున్నాయి. అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహించడం వల్ల తమ పిల్లలకు ఇక్కడ అనుకూలంగా ఉండడంలేదంటూ వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో చాలా మంది పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించేందుకు ఆసక్తి చూపించడం లేదు. ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమశాఖ ద్వారా గర్భిణులకు,బాలింతలు, చిన్న పిల్లల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నప్పటికీ వాటి అందించే కేంద్రాల్లో మాత్రం సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయి. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు చదువు చెప్పడం, ఆటలు ఆడించడం, నిద్రపుచ్చడం వంటివి చేయాల్సి ఉంటుంది. అయితే అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో ఉండటంతో నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. చిన్నచిన్న ఇరుకు గదులు కావడంతో పిల్లలు ఉండలేని పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల నీటి వసతిలేక బయటకు వెళ్లి తేవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి కొత్త భవనాలు మంజూరు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎంఎల్ఎ

**భూపాలపల్లి రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త**



భూపాలపల్లి మండలం జంగేడు పీఏసిఎస్ ఆద్వర్యంలో పెద్దకుంటపల్లి, వేశాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని సుభాస్‌కాలనీ గ్రౌండ్‌లో నిర్వహించిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఎ

**భూపాలపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలో రాజు మెమోరియల్ మూడు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు బనియన్స్ పంపిణీ చేయగా మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్‌లు బద్ది సమ్మయ్య, ముంజాల రవీందర్ పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో బంగారు పతకం

**నెల్లికుదురు(పెద్దవంగర),నవంబర్ 27,ప్రభాతవార్త**




జాతీయ కరాటే పోటీల్లో మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన జలగం రమా - సురేందర్‌ల కుమార్తే జలగం అను బంగారు పతకాన్ని సాధించింది. హనమ్కోండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని సుబ్బయిపల్లిలో సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అను ఇటివల హైదారాబాద్ యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కేసరిచందర్ మెమోరియల్ జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ 2022 సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటిలు జరిగాయి. ఈ పోటిల్లో సుమారు 2500 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటిల్లో జలగం అను ప్రతిభ చాటి బంగారు పతకంతోపాటు కేసరిచందర్ మెమోరియల్ అవార్డు సాదించి సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమి చైర్మన్,సినీ హీరో సుమన్ తల్వార్ చేతుల మీదుగా అవార్డును అందుకుందని ఆమే తల్లితండ్రులు జలగం రమసురేందర్‌లు తెలిపారు.తమ కూతురు కరాటే పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.